


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

సంపుటి: 4 సంచిక: 41, పేజీలు - 08

శనివారం, జూన్ 8, 2023 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati




# పార్టీలు మారినా ఫేట్ మారలేదు

## - జంపింగ్ నేతలకు తప్పని ఓటమి

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఎన్నికలు రాగానే మొదట టికెట్ కోసం ఎదురుచూస్తారు, ఛాన్స్ లేదనుకుంటే చాలు ఆ పార్టీపై విమర్శలు, ఆరోపణలు చేసి మరో పార్టీలోకి జంప్ అవుతుంటారు. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల ముందు తెలంగాణలో అధికార పార్టీ కాంగ్రెస్ లోకి మారి టికెట్ దక్కించుకొన్న కొందరు నేతలు ఓటమి పాలయ్యారు. భారత రాష్ట్ర సమితి అధికారానికి దూరం కాగానే ఆ పార్టీ సిట్టింగ్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, నేతలు కొందరు అధికార కాంగ్రెస్ పార్టీలో చేరగా, మరికొందరు సిట్టింగ్ ఎంపీలు బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా పార్టీ మారిన నేతలు ఎన్నికల్లో పోటీ చేయగా ఒకే ఒక్కరు విజయం సాధించారు. మిగతా వారికి మాత్రం నిరాశే మిగిలింది. గెలిచిన ఆ ఒక్క అభ్యర్థి వరంగల్ ఎంపీ కడియం కావ్య.

### అధికార పార్టీలోకి జంప్ అయిన నేతలు, కానీ

ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో నేతలను ఆ పార్టీ ఈ పార్టీ నేతలు అని చెప్పే పరిస్థితి లేదు. ఎందుకంటే ఎప్పుడు ఏ పార్టీలో ఉంటారో తెలియని దుస్థితి. అధికార పార్టీలో ఉంటే నాయకులు ప్రతిపక్ష పార్టీలో ఉంటే నాయకులం కాదు. అనే విధంగా రాజకీయ నాయకుల వ్యవహార శైలి మారింది. ఏళ్ల తరబడి అధికారంలో ఉన్న అధికారానికి దూరమైన కొద్ది రోజులకే నేతలు ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలోకి జంప్ అవుతున్నారు. ఇలాంటి పరిస్థితి మొన్నటి లోక్‌సభ ఎన్నికల ముందు జరిగింది. భారత రాష్ట్ర సమితి అధికారానికి దూరం కాగానే ఆ పార్టీ సిట్టింగ్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, నేతలు కాంగ్రెస్‌లో చేరిపోయారు. అంతే కాదు సీట్లు దక్కించుకుని పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేశారు. ఇలా బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ లోకి వెళ్లిన వారిలో చేవెళ్ల సిట్టింగ్ ఎంపీ రంజిత్ రెడ్డి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, మాజీ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి ఆయన భార్య సునీతా మహేందర్ రెడ్డి, స్టేషన్ ఘణపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



ఆయన కూతురు కడియం కావ్య ఉన్నారు.

### పార్టీ మారినా, మారని ఫేట్.. తప్పని ఓటమి

బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన రంజిత్ రెడ్డి చేవెళ్ల పార్లమెంట్ నుంచి, సిట్టింగ్ ఎమ్మెల్యే గా ఉన్న దానం నాగేందర్ సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానం నుంచి, పట్నం సునీతా మహేందర్ రెడ్డి మల్కాజిగిరి పార్లమెంట్ నుంచి, కడియం కావ్య వరంగల్ పార్లమెంట్ స్థానం నుంచి ఎన్నికల్లో పోటీ చేశారు. అయితే పార్టీ మారినా వారి ఫేట్ మాత్రం మారలేదు. అధికార పార్టీలో ఉంటే విజయం తథ్యమని

6లో

# రాజ్యాంగమే సుప్రీం

## - ఎన్డీఏ సమావేశంలో మోదీ క్లియర్ మెసెజ్



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) దేశ రాజధానిలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. భారతీయ జనతా పార్టీ సారథ్యంలోని ఎన్డీఏ, కాంగ్రెస్ నాయకత్వాన్ని వహిస్తోన్న ఇండియా కూటమి వరుస భేటీలను నిర్వహిస్తోన్నాయి. కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంపై వ్యూహ ప్రతివ్యూహాలు పన్నుతున్నాయి. ఈ పరిణామాల మధ్య ఎన్డీఏ ఢిల్లీలో సమావేశమైంది. బీజేపీ, ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల అధినేతలు, ముఖ్యమంత్రులు, కొత్తగా ఎన్నికైన లోక్‌సభ అభ్యర్థులు ఇందులో పాల్గొన్నారు. పాత పార్లమెంట్ భవనం సెంట్రల్ హాల్‌లో ఏర్పాటైన సమావేశంలో తమ పార్లమెంటరీ పార్టీ అధినేతగా మోదీని ఎన్నుకున్నారు. అనంతరం మోదీ మాట్లాడారు. 10 సంవత్సరాల తమ ప్రభుత్వ హయాంలో చోటు చేసుకున్న పెను మార్పులు, సంక్షేమం, అభివృద్ధి, దేశం సాధించిన పురోగతిని చూసే ప్రజలు మూడోసారి తమకు పట్టం కట్టారని అన్నారు. ఈ దఫా ప్రభుత్వం మరింత కొత్తగా పరిపాలన సాగిస్తుందని హామీ ఇచ్చారు. ఎన్డీఏ అనే పదాలకు

6లో

# ఢిల్లీకి సీఎం రేవంత్ రెడ్డి

## - కొత్త టీపీసీసీ చీఫ్, కేబినెట్ విస్తరణపై కీలక నిర్ణయాలు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి హస్తినకు పయనమయ్యారు. నేడు ఢిల్లీలో జరగబోయే కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ(సీడబ్ల్యూసీ) సమావేశంలో రేవంత్ రెడ్డి పాల్గొననున్నారు. సీఎం రేవంత్ రెడ్డితో పాటు పలువురు ఎంపీలు కూడా ఢిల్లీకి వెళ్తున్నట్లు తెలుస్తోంది. తెలంగాణలో 8 లోక్ సభ స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందిన నేపథ్యంలో రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనపై ప్రాధాన్యత సంతరించుకుంది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఇప్పటి వరకు

6లో

# రాష్ట్రంలో రాజ్యాంగ వ్యవస్థలు కుప్పకూలాయి

## - ట్విట్టర్ వేదికగా జగన్ ఆవేదన




అమరావతి (ప్రశ్న న్యూస్) రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులపై జరుగుతున్న దాడులపై మాజీ సీఎం, ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మరోసారి స్పందించారు. రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ శ్రేణులను ఇబ్బందులకు గురి చేస్తున్నారంటూ గురువారం ట్విట్టర్‌లో పోస్టు పెట్టిన ఆయన ఆ పార్టీ ముఖ్య నాయకులతోనూ సమావేశమయ్యారు. దాడులు జరిగే ప్రాంతాలకు వెళ్లి కార్యకర్తలకు భరోసా కల్పించేందుకు జిల్లాలు వారీగా కమిటీలను ఏర్పాటు చేశారు. అదే సమయంలో గవర్నర్ దీనిపై జోక్యం చేసుకోవాల్సిందిగా ట్విట్టర్‌లో కోరిన ఆయన పలువురు నేతలను గవర్నర్ వద్దకు పంపించారు. అయినప్పటికీ అనేక ప్రాంతాల్లో దాడులు జరుగుతుండడం, ఎమ్మెల్యే అభ్యర్థులు పోటీ చేసిన వారి ఇళ్లకు వెళ్లి మరీ దాడులకు పాల్పడుతుండడంతో జగన్ మరోసారి ట్విట్టర్‌లో స్పందించారు. రాష్ట్రంలో జరుగుతున్న దాడులపై స్పందించాల్సిందిగా ఆయన గవర్నర్‌ను కోరారు.

'రాష్ట్రంలో రాజ్యాంగ వ్యవస్థలు కుప్పకూలిపోయాయి. చంద్రబాబు రాజకీయ కక్ష సాధింపులతో ప్రజాస్వామ్యానికి పెనుముప్పు వచ్చింది. టీడీపీ యథేచ్ఛ

6లో

# సంయమనం పాటించండి

## - క్యాడర్‌కు చంద్రబాబు సూచనలు



అమరావతి (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల ఫలితాల తర్వాత అక్కడక్కడా ఉద్రిక్తతలు, దాడులు జరుగుతున్నాయి. ప్రత్యర్థి పార్టీల నేతలను, శ్రేణులను రెచ్చగొట్టేలా కవ్వింపు చర్యలకు పాల్పడుతున్నారు. పలుచోట్ల టీడీపీ శ్రేణులు, వైసీపీ లీడర్లు, శ్రేణులను రెచ్చగొట్టేలా ప్రవర్తిస్తుండగా.. కొన్నిచోట్ల వైసీపీ శ్రేణుల నుంచి కూడా ఇదే తరహా కవ్వింపు చర్యలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలోనే టీడీపీ కార్యకర్తలు, అభిమానులకు చంద్రబాబు కీలక సూచనలు చేశారు. అందరూ సంయమనంతో వ్యవహరించాలని సూచించారు. ఏపీలో ఎన్నికల ఫలితాల తర్వాత అక్కడక్కడా జరుగుతున్న కవ్వింపు చర్యలు, దాడులపై చంద్రబాబు ఆరా తీశారు. కొన్ని ప్రాంతాల్లో వైసీపీ, టీడీపీ శ్రేణుల మధ్య జరిగిన ఉద్రిక్తతలు, ఘర్షణలపై పార్టీ శ్రేణుల నుంచి చంద్రబాబు సమాచారం తెప్పించుకున్నారు. వైసీపీ కవ్వింపు చర్యలపై అప్రమత్తంగా ఉండాలని పార్టీ శ్రేణులకు సూచించిన టీడీపీ అధినేత నేతలకు సైతం పలు కీలక సూచనలు చేశారు. దాడులు, ప్రతిదాడులు జరగకుండా ఎమ్మెల్యేలు, నేతలు చూడాలని ఆదేశించారు. టీడీపీ క్యాడర్ మొత్తం సంయమనంతో వ్యవహరించాలని ప్రత్యర్థి పార్టీ రెచ్చగొట్టినా పూర్తి సంయమనంతో వ్యవహరించాలన్నారు. ఇదే సమయంలో పోలీసులకు సైతం పలు సూచనలు చేశారు. శాంతి భద్రతల పరిరక్షణ

6లో

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో

# తీన్మార్ మల్లన్న విజయం



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హోరాహోరీగా సాగిన నల్గొండ-వరంగల్- ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియలో ఎట్టకేలకు ఫలితం వచ్చేసింది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న (చింతపండు నవీన్) విజయం సాధించారు. తెలంగాణ రాష్ట్రంలో మే 27న జరిగిన నల్గొండ-ఖమ్మం-వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ఓట్ల లెక్కింపు శుక్రవారం ముగిసింది. అత్యధిక ఓట్లు సాధించిన తీన్మార్ మల్లన్నను విజేతగా ప్రకటించారు రిటర్నింగ్ అధికారి. బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డిపై మల్లన్న విజయం సాధించారు. ఈ ఎన్నికలో పోటీచేసిన బీజేపీ అభ్యర్థి ప్రేమేందర్ కుమార్, స్వతంత్ర

6లో

# రాష్ట్రపతిని కలిసిన మోదీ

## - ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశం కల్పించాలని వినతి



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) ఎన్డీయే పార్లమెంటరీ లీడర్ నరేంద్ర మోదీ శుక్రవారం సాయంత్రం రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిశారు. ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశం కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా తనను లోక్ సభ పక్షనేతగా ఎన్డీయే మిత్రపక్షాలు ఎన్నుకున్న తీర్మానాన్ని రాష్ట్రపతికి అందజేశారు. మోదీ వెంట ఎన్డీయే భాగస్వామ్య పక్షాల నేతలు ఉన్నారు. తమ కూటమికి మద్దతు ఇస్తోన్న పార్టీల లేఖలు, కొత్తగా

6లో

# సీఎం కాకముందే యాక్షన్‌లోకి చంద్రబాబు

## - నూతన సీఎస్‌గా నీరబ్ కుమార్ బాధ్యతలు

## - సీఎంవో నుంచి ముగ్గురు ఐపీఎస్‌ల బదిలీ



అమరావతి (ప్రశ్న న్యూస్) ఏపీ నూతన సీఎస్‌గా నీరభ్ కుమార్ ప్రసాద్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలోని మొదటి బ్లాక్‌లో టీటీడీ వేద పండితులు, విజయవాడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానం వేద పండితుల ఆశీర్వచనాల మధ్య ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. తనకు సీఎస్‌గా అవకాశం కల్పించిన గవర్నర్, సీఎంగా ప్రమాణం చేయబోయే చంద్రబాబులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సహచర అధికారులు, సిబ్బంది సహకారంతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లోనూ ముందుకు తీసుకెళ్లేందుకు తన వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యాలకు అనుగుణంగా.. అభివృద్ధి, సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో మరింత అమలు చేసేలా పని చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో జీఏడీ కార్యదర్శి సురేశ్ కుమార్, స్పెషల్ సీఎస్ గోపాలకృష్ణ ద్వివేది, పీసీసీఎఫ్ వై.మధుసూదన్ రెడ్డి, ఐటీ కార్యదర్శి కె.శశిధర్, సర్వీసెస్ శాఖ కార్యదర్శి పి.భాస్కర్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు. కాగా,

6లో

## భవిష్యత్ కార్యాచరణపై

# కేసీఆర్ ఫోకస్

## - బీఆర్ఎస్ ముఖ్య నేతలతో సమాలోచనలు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో, తాజాగా జరిగిన లోక్ సభ ఎన్నికల్లో ఘోర పరాజయం చెందిన భారత రాష్ట్ర సమితి భవిష్యత్ కార్యాచరణపై దృష్టి సారించింది. పార్టీ ఏర్పాటైన తర్వాత తొలిసారి గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్న క్రమంలో పార్టీని పటిష్టపరిచి మరింతగా బలోపేతం చేయడంపై అధినేత కెసిఆర్ దృష్టి సారించారు. అందులో

6లో

# టీచర్లకు గుడ్ న్యూస్

## - టెట్‌తో సంబంధం లేకుండానే ప్రమోషన్లు

6లో



ప్రజాప్రశ్న

హైదరాబాద్, శనివారం 8, జూన్ 2024

# సుందిళ్ల బ్యారేజ్‌ను సందర్శించిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి

- నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ కి నివేదించాం
- ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందువల్ల సందర్శించలేకపోయాం
- రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి



**మంథని( ప్రశ్న న్యూస్)** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత భారత దేశంలోనే డ్యామ్లకు బ్యారేజీలకు సంబంధించి అత్యంత నైపుణ్యం ఉన్న బాడీ గా పార్లమెంట్లో చట్టం చేసిన నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ కి ఈ పని అప్పగించడం జరిగిందని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తెలిపారు. మేడిగడ్డ అన్నారం సుందిళ్ల మూడు డామేజ్ లను పరిశీలించాలని ఎంత మేరకు నష్టం జరిగింది ఏ స్థాయిలో నష్టం జరిగింది పరిశీలించాలని కోరడం జరిగిందన్నారు ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ వారు ప్రాథమిక నివేదిక ఇవ్వడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా ఈ మూడు బ్యారేజీల్లో ఏమి చేయాలో వివిధ కార్యక్రమాలు లిస్ట్ అవుట్ చేసినట్లు ఆయన వెల్లడించారు. అలాగే కొన్ని టెస్టులు కూడా చేయాలని వాళ్ళు తెలపడం జరిగిందన్నారు.. నేషనల్ డ్యామ్ అథారిటీ కి మూడు బ్యారేజీల రక్షణ కొరకు అలాగే పునరుద్ధరణ కొరకు మూడు ఏజెన్సీలకు పని అప్పగించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందువల్ల రాలేకపోయానని, ఈరోజు కోడ్ ఎత్తివేయడంతో సందర్శించినట్లు చెప్పారు. ఈరోజు అన్నారం, మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజ్లను సందర్శించి నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఇంజనీరింగ్ శాఖ అధికారులు, సంబంధిత ఏజెన్సీలకు వివరించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఈ మూడు డ్యాములకు పరిశీలించడానికి సంబంధించి సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ గోష్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పనులు వెంటనే పూర్తి చేయడానికి నవయుగ ఏజెన్సీకి ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. మంత్రి వెంట సంబంధిత శాఖ అధికారులు, ఏజెన్సీల యజమానులు పాల్గొన్నారు. పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతించారు. గోదావరిఖని ఏసిపి మడత రమేష్ బందోబస్తు నిర్వహించారు. మంత్రితో పాటు ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమాదేవి, కిసాన్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శశిభూషణ్ కాచే, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, కిసాన్ సెల్ జిల్లా కన్వీనర్ ముస్కుల సురేందర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు అజీమ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిని సన్మానించిన మున్సిపల్ చైర్ పర్సన్ రమాదేవి



**మంథని( ప్రశ్న న్యూస్ )** మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను సందర్శించడానికి వచ్చిన రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ని గురువారం మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమాదేవి సురేష్ రెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రం సస్యశ్యామల అవడంలో కీలక భూమిక పోషిస్తున్న ఈ మూడు బ్యారేజీల పునరుద్ధరణ కార్యక్రమం లో భాగంగా మంత్రి ఇక్కడికి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ బ్యారేజీలో జరిగిన నష్టాన్ని గత ప్రభుత్వం కప్పిపుచ్చే ప్రయత్నం చేసిందని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ సూచనల మేరకు బ్యారేజీ పునరుద్ధరణ చర్యలు వేగవంతంగా చేపట్టాలని ఉద్దేశంతో మంత్రి ఇక్కడికి రావడంజరిగిందన్నారు. బ్యారేజీ వల్ల స్థానికంగా వచ్చే సమస్యల పరిష్కారానికి ప్రతిపాదనను సమర్పించినట్లు ఆమె తెలిపారు. మంథని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఐలి ప్రసాద్, రాష్ట్ర కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు శశిభూషణ్ కాచే, జిల్లా కన్వీనర్ ముస్కుల సురేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అజీమ్ ఖాన్, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, పెంటరి రాజు, జనగామ నర్సింగరావు, మూల పురుషోత్తం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు వెంకటేశ్వరస్వామి ఆలయ స్లాబ్ నిర్మాణం ప్రారంభం


-ముఖ్యఅతిథిగా కేఎస్సార్‌కు ఆహ్వానం



**కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్)** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మధురానగర్‌లో గల శ్రీ అష్టలక్ష్మీ సమేత వేంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు శుక్రవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డిని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం కేఎస్సార్‌ను ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించి నేడు(శనివారం) ఉదయం 09 గంటలకు మధురానగర్‌లోని శ్రీ అష్టలక్ష్మీ సమేత వేంకటేశ్వర స్వామి వారి ఆలయ పైకప్పు (స్లాబ్) నిర్మాణం ప్రారంభిస్తున్న సందర్భంగా నిర్వహించే కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా పాల్గొనాలని ఆహ్వానించగా అందుకు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో పంగా శ్రీనివాస్ రావు, విష్ణువర్ధన్ రావు, లింగయ్య, రాంబాబు, మద్దయ్యలు పాల్గొన్నారు.

# డేటింగ్ యాప్ ముసుగులో కొత్తరకం మోసం

## - కొంత మంది పబ్ ఓనర్స్ అమ్మాయిల ద్వారా కొత్త రకం దందా







**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** అమ్మాయిలను ఎరగా వేసి సైబర్ మోసాలకు పాల్పడుతున్న ఘటనలు చాలానే వెలుగు చూశాయి. అయితే తాజాగా హైదరాబాద్ లో వీటిని తలదన్నేలా డేటింగ్ యాప్ ముసుగులో కొత్తరకం మోసం కలకలం రేపుతున్నది. ఇటీవల కాలంలో చాలా మంది అబ్బాయిలు అమ్మాయిల మోజులో పడి డేటింగ్ యాప్ లను ఆశ్రయిస్తున్నారు. ఇదే అదునుగా చేసుకొని కొంత మంది పబ్ ఓనర్స్ అమ్మాయిల ద్వారా వలపు వలలు విసురుతూ కొత్త రకం మోసానికి తెరలేపారు. ఇలా డేటింగ్ యాప్ లో అమ్మాయిల ద్వారా పబ్ ఓనర్లు చేస్తున్న దోపిడీ ఇటీవల ఒకటి బట్టబయలైంది. డేటింగ్ యాప్ లో అమ్మాయిలను ఎరగా వేసి అలా పరిచయమైన వారిని పబ్ లకు పిలిపిస్తూ వారి చేత ఖరీదైన మద్యం కొనుగోలు చేయిస్తున్నారు. తీర వారు కొనుగోలు చేస్తున్న మద్యానికి రెండింతలు బిల్లును బలవంతంగా వసూలు చేస్తూ నిలువు దోపిడీ చేస్తున్నారు. ఓ యువకుడు ఇలాగే మోసపోవడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం ప్రకారం.. ఇటీవల టిండర్ డేటింగ్ యాప్ లో ఓ అబ్బాయికి రితికా అనే అమ్మాయి పరిచయం అయింది. అలా పరిచయం అయిన మరుసటి రోజే ఆ యువకుడిని కలుద్దామని చెప్పి హైటెక్ సిటీ మెట్రో స్టేషన్ వద్దకు రావాలని రితికా కోరింది. దీంతో ఇద్దరు మెట్రో స్టేషన్ వద్ద కలుసుకున్నారు. కాసేపు మాట్లాడుకున్నాక ఆ పక్కనే ఉన్న గ్యాలేరియా మాల్ లో ఉన్న మోష్ పబ్ కు వెళ్లామని కోరింది. ఆమె మాటలకు ఓకే చెప్పిన సదరు యువకుడు ఆమెతో కలిసి మోష్ పబ్ కు వెళ్లారు. అక్కడ తియ్యని మాటలు చెప్పి అతడి చేత రితికా ఖరీదైన మద్యం ఆర్డర్ చేయించింది. అయితే తాగిన దాని కంటే రెండింతలు బిల్లు ఆ యువకుడి వద్ద నుంచి పబ్ యాజమాన్యం వసూలు చేసింది. దాంతో మొత్తం రూ. 40,505 బిల్లును బెదిరించి బలవంతంగా కట్టించుకుంది. తనకు ఇలా జరగడంపై అనుమానం కలిగిన సదరు యువకుడు ఆ పబ్ కు సంబంధించిన రివ్యూలను గూగుల్ లో చూశాడు. అయితే తాను మాత్రమే కాదు, తనలా మరికొంత మంది ఇదే రకంగా మోసపోయినట్లు పలువురు రివ్యూలు కనిపించాయి. దాంతో పబ్ యాజమాన్యం, డేటింగ్ యాప్ లో అమ్మాయిలతో కలిసి ఇలా మోసం చేస్తున్నారని గ్రహించాడు. ఇందుకు సంబంధించి క్లబ్ వసూలు చేసినట్లుగా ఉన్న ఓ బిల్లు పేపర్, బాధితుడు రాసినట్లుగా ఉన్న స్క్రీన్ షార్టులు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి.

## కొల్చారం మండలంలోని విషాద ఛాయ చెట్టును ఢీకొని రిపోర్టర్ మల్లేశం మృతి



**మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్)** చెట్టును ఢీకొని విలేకరి మృతి చెందిన సంఘటన మండల కేంద్రమైన కౌడిపల్లి శివారులోని బట్టెమ్మ గుడి సమీపంలో శుక్రవారం సాయంత్రం చోటు చేసుకుంది. కుటుంబీకుల కథనం ప్రకారం. కొల్చారం కు చెందిన మంగలి మల్లేశం (34) తన బైక్ పై కౌడిపల్లికి సొంత పనుల నిమిత్తం వచ్చాడు. తిరిగి బైక్ పై ఇంటికి వెళుతున్న క్రమంలో రోడ్డుపై ఉన్న చెట్టుకు బలంగా ఢీకొనడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. అనంతరం 108 అంబులెన్స్ లో బాధితున్ని మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటికే బాధితుడు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించి కుటుంబ సభ్యులకు తెలిపారు. మృతుడు మల్లేశం గత కొంతకాలంగా కొల్చారం మండలం సూర్య విలేకరిగా విధులు నిర్వహిస్తున్నాడు. మృతునికి భార్య చిన్న వయసు గల ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుటుంబ పెద్దదిక్కు మృతి చెందడంతో భార్యాపిల్లల రోదనలు పలువురిని కంటతడి పెట్టించాయి.

## మిస్సింగ్ కేసును గంటల వ్యవధిలో చేదించిన బాలానగర్ పోలీసులు




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** బాలానగర్ పోలీసుస్టేషన్ పరిధిలో గురువారం రాత్రి 8 గంటల ప్రాంతంలో పదేళ్ళ ఓ బాలుడు మిస్సింగ్ కలకలం రేపింది. సమాచారం అందుకున్న బాలానగర్ సీఐ నవీన్ కుమార్ వెంటనే స్పందించి సిబ్బందిని అప్రమత్తం చేశారు. మిస్సింగ్ కేసును గంటల వ్యవధిలోనే బాలానగర్ పోలీసులు ఛేదించారు. బాలానగర్ సీఐ నవీన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం, బాలానగర్ పోలీస్ స్టేషన్ పరధిలోని ఏపీహెచ్ బి కాలనీ నివసితుడు ఎలిమినేటి రాజశేఖర్ రెడ్డి కుమారుడు ఎలిమినేటి కృతిక కళ్యాణ్ రెడ్డి (10), గురువారం సాయంత్రం ఆడుకుంటానని ఇంటి నుంచి వెళ్ళిన పదేళ్ళ బాలుడు కనిపించకుండా పోయాడు. దీంతో బాలుని తల్లిదండ్రులు పోలీసులకు కంప్లైంట్ చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు సీసీ పుటేజ్ ఆధారంగా గాలింపు చేపట్టారు. సైకిల్ పై గండిమైసమ్మ వైపు వెళ్లినట్లు గ్రహించిన పోలీసులు. కేసును కొద్ది గంటల్లో చేధించి, బాలుని క్షేమంగా తల్లిదండ్రులు అప్పగించారు. బాలుని కుటుంబసభ్యులు క్షేమంగా తమ కొడుకును అప్పగించినందుకు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. మిస్సింగ్ కేసును చాకచక్యంగా ఛేదించిన ఎస్ఐ అశోక్ కుమార్, ఏఎస్ఐ ఆంజనేయులు, క్రైమ్ సిబ్బంది శ్రీనివాస్, విశాల్, కృష్ణ, యాదప్ప లను బాలానగర్ ఏసీపీ అభినందించారు.

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని సత్కరించిన సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్



**మంథని ( ప్రశ్న న్యూస్)** అన్నారం, మేడిగడ్డ, సుందిళ్ల ప్రాజెక్టుల మరమ్మతు పనుల్లో భాగంగా మంథని మండలం సుందిళ్ల పార్వతి బ్యారేజీ సందర్శనకు వచ్చిన నీటి పారుదల శాఖ మాత్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డిని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఎలక్షన్ కమిటీ మెంబర్ శశిభూషణ్ కాచే, మంథని మున్సిపల్ చైర్పర్సన్ పెండ్రు రమ-సురేష్ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి ఊదరి శంకర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అజీంఖాన్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎరుకల ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## గుడి మల్కాపూర్‌లో ఆర్ట్ ఫెస్టివల్

- ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించిన పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు
- ముంబై ఢిల్లీలో మాదిరిగా హైదరాబాద్ కు ఇండియా ఆర్ట్ ఫెస్టివల్




**శేరిలింగపల్లి (ప్రశ్న న్యూస్)** తెలంగాణ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు 3 రోజుల ఇండియా ఆర్ట్ ఫెస్టివల్‌ని ను పార్వతి రెడ్డి, ఆర్ట్ కలెక్టర్ ఎన్ ఆర్ ఐ ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ కె. లక్ష్మా గౌడ్, ప్రముఖ కళాకారుడు అంజు పొద్దార్ ఆర్ట్ కానాయిజర్ రచయిత రాజేంద్ర పాటిల్, ఇండియా ఆర్ట్ ఫెస్టివల్ వ్యవస్థాపక డైరెక్టర్ తో కలిసి ముఖ్యా అతిథులుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్ట్ రచయిత రాజేంద్ర పాటిల్ మాట్లాడుతూ..ముంబై ఢిల్లీలో 20 ఎడిషన్ల తర్వాత, భారతదేశ సమకాలీన కళా ఉత్సవం ఇప్పుడు హైదరాబాద్‌కు వచ్చిందనీ నగరంలో ఇది మా తొలి ప్రదర్శన అని అన్నారు. ఇక నుంచి హైదరాబాద్‌లో ఇది వార్షిక వ్యవహారంగా ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం గుడి మల్కాపూర్ రోడ్డులోని కింగ్స్ కోహినూర్ కన్వెన్షన్‌లో ఈ ఉత్సవం జరుగుతుందని తెలిపారు. అనంతరం తెలంగాణ పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ...కళ అందరికీ అందుబాటులో ఉండాలి. ప్రతి ఇంట్లో ఒక కళాఖండం ఉండాలి అని అన్నారు. ప్రతి ఇంటిలో అందమైన ల్యాండ్‌స్కేప్ పెయింటింగ్, నైరూప్య కళ లేదా శిల్పం,కళాఖండం లేదా ఫోటో ఉండాలనీ. అవి ఆ స్థలాన్ని ప్రకాశవంతం చేస్తాయని కేంద్ర బిందువును సృష్టిస్తాయని ఇది మంచి అనుభూతిని అందిస్తూనే, కళాకారులకు కూడా సహాయపడుతుందనీ అనేక కళలు చేతిపనుల రూపాలు కనుమరుగవుతున్నాయనీ. ఇది వాటిని పునరుద్ధరించడానికి కూడా సహాయపడుతుందనీ అన్నారు. మొత్తంమీద కళాకారులకు ప్రోత్సహించాల్సిన అవసరం కార్పొరేట్ సంస్థలకు, నా మంత్రి సహచరులకు బ్యూరోక్రాట్‌లకు కూడా విజ్ఞప్తి చేశారు. ఇండియా ఆర్ట్ ఫెస్టివల్‌లో 30 గ్యాలరీలు, 250 మంది కళాకారులు తమ 3500 కళాఖండాలు100 స్టాల్స్ లో ప్రదర్శిస్తున్నారని ఫెస్టివల్‌లో మూడు రోజులపాటు లైవ్ మ్యూజిక్‌తో కూడిన ఫ్యూజన్ షో మధ్యాహ్నం 3.30 నుండి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతుందనీ భారతీయ కళల ద్వారా 12000 సంవత్సరాల ప్రయాణం అయ్యిందనీ ఎటర్నల్ కాన్వాస్ యొక్క చలనచిత్ర ప్రదర్శన సాయంత్రం 6 నుండి 7.15 గంటల మధ్య జరుగుతాయనీ తెలిపారు. శుక్రవారం నుండి ఆదివారం వరకు మూడు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవం ఉదయం 11 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు తెరిచి ఉంటుంది. ఆర్కిటెక్ట్స్ ఇంటీరియర్ డిజైనర్లు ఆహ్వానించబడ్డారు. కానీ సాధారణ ప్రజలకు, ఒక్కొక్కరికి రూ. 299/- ప్రవేశ రుసుము ఉంది. టిక్కెట్లు బుక్ మై షో డాట్ కామ్ లో ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉన్నాయని అన్నారు. మూడు రోజుల్లో 15000 మంది కళాభిమానులు ఈ ఉత్సవాన్ని సందర్శిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ శిల్పులు కళాకారులు, గణేష్ కుమార్ మల్తుర్కర్, ది బాంబే ఆర్ట్ సొసైటీ, కలర్ కాన్వాస్, హైదరాబాద్ ఆర్ట్ సొసైటీ, ఫ్యూజన్, బాంబే ఆర్ట్ సొసైటీ, సమ కాంత రెడ్డి, ప్రియా ఆర్ట్, కాన్వాస్ డ్రీమ్స్ ఆర్ట్ గ్యాలరీ,ది ఇండియన్ ఆర్ట్, కాటేజ్, ఓం తాడ్కర్, స్టూడియో టైగర్‌వాలా బీవోఏ గ్యాలరీ వంటి కళాకారులు ప్రదర్శించనున్నారు.

## ఎమ్మెల్యే నారాయణ ని మర్యాదపూర్వకంగా కలిసిన తిరుపతి పార్లమెంట్ బీసీ సెల్ కార్యవర్గ సభ్యులు

పాడి వెంకటసుబ్బయ్యా యాదవ్



**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్)** నెల్లూరు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే పొంగూరు నారాయణను శుక్రవారం ఆయన నివాసంలో తిరుపతి పార్లమెంట్ బీసీ సెల్ కార్యవర్గ సభ్యులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్ ఆయనను మర్యాదపూర్వక కలిసి పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సత్కరించి మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలియజేశారు. సందర్భంగా ఎమ్మెల్యే నారాయణ మాట్లాడుతూ తిరుపతి పార్లమెంట్ బీసీ సెల్ కార్యవర్గ సభ్యులు తెదేపా సీనియర్ నాయకులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్ ను సులూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ ఓజిలి మండల ప్రజలు, సులూరుపేట నియోజకవర్గ ప్రజలు తెలుగుదేశం పార్టీకార్యకర్తల నాయకులు కష్టపడి పార్టీ కోసం పార్టీ గెలుపు కోసంగెలిపించిన సందర్భంగా ఆయన సుప్రత్యేకంగా అభినందించారు. అలాగే ఓజిలి మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఎమ్మెల్యేగా గెలిపించినందుకు నాయకులకు, ప్రజలకు రుణపడి ఉంటా

**ప్రజా సేవే నా లక్ష్యం- సమస్యల పరిష్కారం కోసం కాల్ సెంటర్ ఏర్పాటు**

**- అక్రమార్కుల భరతం పడతా**

**- గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్**



**నెల్లూరు బ్యూరో ( ప్రశ్న న్యూస్)** గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యేగా 20వేల కు పైగా మెజారిటీతో నన్ను గెలిపించిన ప్రజలకు నాయకులకు గెలిపించినందుకు వారికి రుణపడి ఉంటాను అని నియోజకవర్గంలోని సమస్యలన్నీ పరిష్కరిస్తామని పార్టీ గెలుపుకు కృషి చేసిన టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలకు గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే సునీల్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు. శుక్రవారం గూడూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ విలేకరుల సమావేశం నిర్వహించారు ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం జరిగిన సమావేశంలో సునీల్ కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు నాపై ఎంతో నమ్మకంతో ఎమ్మెల్యేగా గెలిపించారని వారి రుణం తీర్చుకోలేనిదని అన్నారు మేము ఎవరిపై కక్ష సాధింపు చర్యలు చేయమని అలాగే టిడిపి కార్యకర్తలు జోలికి వస్తే వదలమని అన్నారు గత వైసిపి ప్రభుత్వంలో జరిగిన అవినీతిని వెలికి తీస్తామని అధికారులు న్యాయబద్ధంగా విధులు నిర్వహించాలని సూచించారు మున్సిపాలిటీ, నియోజకవర్గంలోని మండలాల్లో సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కరిస్తామన్నారు. అధికారంలోకి వచ్చామని వైసిపి నుండి స్వార్థపరులైన నాయకులు పార్టీలోకి వస్తే వారిని చేరనివ్వమని గట్టిగా చెప్పారు. నా విజయానికి కృషిచేసిన టిడిపి బిజెపి జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు ఈ సమావేశంలో నాయకులు శీలం కిరణ్ కుమార్, భాస్కర్ రెడ్డి, లీలావతి ,పులిమి శ్రీనివాసులు, వెంకటేశ్వరరాజు, బిల్లు చెంచురామయ్య, శివకుమార్, వెంకటేశ్వర రెడ్డి, పీట్టి నాగరాజు ,శ్రావణి, తదితరులు పాల్గొన్నారు .

# గున్నం సేవా ట్రస్ట్ అధినేత గున్నం మధుసూదన్ రెడ్డిని కలిసిన

**మండల అధ్యక్షులు గుజ్జులపూడి విజయ్ కుమార్**

**ఓజిలి మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు**



**ఓజిలి (ప్రశ్న న్యూస్)** సులూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ గెలవడం, తెలుగుదేశం పార్టీ గెలుపొందిన నేపథ్యంలో ఓజిలి మండలంలోని బట్ల కనుపూరు గ్రామంలో గున్నం సేవా ట్రస్ట్ అధినేత తేదేపా సీనియర్ నాయకులు గున్నం రెడ్డి మధుసూదన్ రెడ్డి నివాసంలో ఆయన మర్యాదపూర్వకంగా మండల అధ్యక్షులు గుజ్జులపూడి విజయ్ కుమార్ నాయుడు, ఉపాధ్యక్షులు దువ్వూరు శ్రీనివాసులు రెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయక్ నాయకులు కంకణాల సత్య వరప్రసాద్ నాయుడు, తిరుపతి పార్లమెంట్ బీసీ సెల్ కార్యవర్గ సభ్యులు తెదేపా సీనియర్ నాయకులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్, 30 వ వార్డు బూత్ కన్వీనర్ అట్ల మల్లికార్జున యాదవ్, తెదేపా సీనియర్ నాయకులు మైలాం జయ చంద్ర రెడ్డి, మానమాల గ్రామానికి చెందిన యువ నాయకులు శ్రీనివాసులు, షేక్ రఫీ, ఇంకా పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు వేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు అందజేశారు.

## నూతన ముఖ్యమంత్రినారా చంద్రబాబునాయుడు ని మర్యాదపూర్వకంగా కలసినగూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్

**ప్రముఖ పారిశ్రామిక వేత్త తేదేపా అగ్ర నేత కొండేపాటి గంగా ప్రసాద్**



**నెల్లూరు బ్యూరో ( ప్రశ్న న్యూస్)** ఈ ఎన్నికల ఫలితాలలో పసుపు ప్రభంజనం సృష్టించి,రాష్ట్ర రాజకీయాల్లో చారిత్రాత్మక విజయం నమోదు చేసిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, నవ్యాంధ్రకు కాబోయే నూతన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ని ఉండవల్లిలోని ఆయన నివాసం నందు ప్రముఖ పారిశ్రామిక వేత్త తేదేపా అగ్ర నేత కొండేపాటి గంగా ప్రసాద్ తో కలిసి గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సులూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, ఆదిమూలం సురేష్, ఇక పలువురు తెదేప నేతలు తదితరులు ఉన్నారు.

# తెలంగాణలో రాబోయేది బిజెపి ప్రభుత్వం

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**

**దుగ్యల ప్రదీప్ కుమార్**



**పెద్దపల్లి ప్రతినిధి** రాబోయే కాలంలో కూడా ఇదే విధంగా బిజెపి పార్టీకి ఓట్లు వేసి పెద్దపల్లి అసెంబ్లీలో సుఫరిపాలనకు బాట వేయాలని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ కోరుతున్నా అన్నారు. బిజెపి పార్లమెంట్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ ముందుగా పెద్దపల్లి పార్లమెంట్, అసెంబ్లీలో మోడీ పటిష్ఠమైన నాయకత్వాన్ని వారి సమర్థ సుపరిపాలన చూసి ఓట్లు వేసిన పెద్దపల్లి ప్రజానీకానికి, రైతులకు, మహిళలకు, యువకులకు, ఉద్యోగస్తులకు, ఇతర అన్ని రకాల ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. బిజెపి అంత్యోదయ సిద్ధాంతంతో మీద పనిచేస్తుందన్నారు. దృఢమైనా సంకల్పంతో పనిచేస్తున్న బిజెపికి ప్రజలు ఓట్లు వేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ వారి 75 ఏళ్ల పాలనలో ఎస్సీలు, బీసీల పట్ల రాజ్యాంగాన్ని రాసిన అంబేద్కర్ పట్ల చేసింది ఏమీ లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ, కమ్యూనిస్టు పార్టీలతో కుమ్మక్కై పార్లమెంటుకు వెళ్లకుండా పార్లమెంట్ ఎన్నికలలో ఓడించిన ఘనత కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలదన్నారు. ప్రపంచ స్థాయిలో ప్రపంచ దేశాలు మెచ్చుకునే విధంగా మోడీ పాలన అందించడం చూసిన ప్రజలు బిజెపి పార్టీకి ఓట్లు వేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాల హాయంలో అవినీతి, కుంభకోణాలు, బాంబు బ్లాస్టులు, ఏలాంటి డెవలప్మెంట్ లేకుండా ఉండేదన్నారు. కానీ మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం 10 ఏళ్ల పాలనలో ఎలాంటి అవినీతి, కుంభకోణాలు లేకుండా ప్రపంచ స్థాయిలో డెవలప్మెంట్ చేసిన ఘనత మోడీ దన్నారు. దేశం, ప్రపంచ స్థాయిలో మోడీ కి ప్రజలలో ఉన్న ఆదరణ చూసి ఓర్వలేక ఏర్పాటువాద పార్టీలు, కుటుంబ పార్టీలు అన్నీ కలిసి, అబద్ధపు ప్రచారాలు చేస్తూ మళ్లీ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తారని, కుల రిజర్వేషన్లు రద్దు చేస్తారని అబద్ధపు ప్రచారాలు చేసి మోడీ కి వ్యతిరేకంగా పోటీ చేశాయన్నారు. అలా చేస్తే 30 పైగా పార్టీలకు 231 సీట్లు రాగా బిజెపి పార్టీకి స్వనీతగా 240 సీట్లు రావడం జరిగిందన్నారు. మోడీ తన కోసమే బ్రతకడం లేదు, దేశం కోసం రాబోయే తరల కోసం, ధర్మం కోసం బతుకుతున్నారు అన్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ వారి కూటమి పార్టీలు వారి కుటుంబం కోసం, కుటుంబ పాలన కోసమే బ్రతుకుతున్నారన్నారు. ఏలాంటి అల్లర్లు లేకుండా ఒక్క తుపాకీ తూటా కూడా పేలకుండా రామమందిరాన్ని మోడీ నిర్మిస్తే కేవలం అల్లలు సృష్టించాలనే దురుద్దేశంతో అవి అక్షంతలు కాదు, రేషన్ బియ్యం అని కాంగ్రెస్ సంబంధించిన ఒక మంత్రి అవహేళన చేయడం వారికి సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో ఏర్పాటై 6నెలలు కాకముందే త్రిబుల్ ఆర్ టాక్స్ పేరుతో తెలంగాణలో ప్రజా సొమ్ము దోచుకుని, కేవలం వారి స్వార్ధ ప్రవచనాల కోసం రాహుల్ గాంధీకి, వారి జాతీయ కాంగ్రెస్ పార్టీకి తరలిస్తు ఈ రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ దోచుకుంటుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆరు గ్యారెంటీల పేరుతో అధికారం చేపట్టి ఆరు నెలల్లో ఆ గ్యారంటీలను నెరవేర్చక ఫెయిల్ అయిందని అన్నారు. పండించిన పంటకు రూ.500 బోనస్ సంగతి, రుణమాఫీ ఎప్పుడు, మహిళలకు ఫ్రీ గ్యాస్ కనెక్షన్, 3 తులం బంగారం ఇస్తానన్నారు అవి ఏవి, ఉద్యోగులకు అండగా ఉంటామని నిరుద్యోగ సమస్య పరిష్కరిస్తామని అధికారం చేపట్టి ఇంతవరకు ఒక నోటిఫికేషన్ ఇవ్వలేదన్నారు. ఒక విధంగా పార్లమెంట్ ఎలక్షన్లలో అత్యధికంగా ఓట్లు బిజెపి పార్టీకే రావడం జరిగిదని, నైతికంగా తెలంగాణలో బిజెపి పార్టీ దగ్గర గెలుపు అన్నారు. రేవంత్ రెడ్డి, మీరు కానీ మీ మంత్రులు గాని, రామ మందిరం గూర్చి మాట్లాడిన మోడీ గురించి మాట్లాడిన హిందువుల గురించి మాట్లాడిన అక్షింతల గురించి మాట్లాడిన పార్లమెంట్ ఎన్నికలలో జరిగిన విధంగా తెలంగాణ ప్రజలు కర్రు కాల్చి వాత పెడుతారు అన్నారు. రాబోయే కాలంలో తెలంగాణలో ఏర్పడే ప్రభుత్వం మీరు అవహేళన చేసిన అక్షింతల పార్టీది, జైశ్రీరామ్ పార్టీది, ధర్మబద్ధమైన పార్టీది, హిందువుల పార్టీది అని తెలియజేశారు. మరొకసారి రైతులకు మహిళలకు యువకులకు ఉద్యోగస్తులకు కళాకారులకు అన్ని రకల ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శిలరపు పర్వతాలు, ఓబీసీ మోర్చా రాష్ట్ర కోశాధికారి తాత రవి, అసెంబ్లీ కన్వీనర్ దాడి సంతోష్, తంగెడ రాజేశ్వరరావు, పోల్సాని సంపత్ రావు, సంతోష్ రెడ్డి, మండల అధ్యక్షులు కావేటి రాజగోపాల్, మేకల శ్రీనివాస్, సంపత్, కారింగుల శ్రీనివాస్, కూకట్ల నాగరాజు, కోదటి రమణారావు, కొప్పుల మహేష్, కౌన్సిలర్ రాజం మహంత కృష్ణ, ఎర్రోళ్ల శ్రీకాంత్, పెంజర్ల రాకేష్, గుడ్ల సతీష్, వేల్పుల రమేష్, పడాల శ్రీధర్, పిట్ట వినయ్, సోడా బాబు, పెరక సాగర్, గదాసి సతీష్ పోగుల రాజు, హరీష్, ఆవుల శ్రీనివాస్ పలువురు పాల్గొన్నారు.

# ఎంపిక చేసుకున్న ప్రదేశాలలో ట్యాంపరింగ్ జరిగింది

**- మాజీ ఎంఎల్ఏ కేతిరెడ్డి**



**ధర్మవరం** వైసిసి మాజీ ఎంఎల్ఏ కేతిరెడ్డి వెంకట రామిరెడ్డి శుక్రవారం ఓ విడియో విడుదల చేశారు. అందులో ఆయన ఈవిఎం ట్యాంపరింగ్ జరిగినట్లు అనుమానం వ్యక్తం చేశారు. పక్కా గెలుస్తామనుకున్న 80 స్థానాల్లో వెనుకబడ్డామన్నారు.ఎలక్షన్ సెఫాలజిస్ట్ ప్రశాంత్ కిశోర్ ముందుగానే వైసిపికి 15 కన్నా ఎక్కువ సీట్లు రావని చెప్పారు. అంతేకాక టిడిపి కూటమికి 160 సీట్లు వస్తాయన్నారు. కెకె సర్వే కూటమికి 160 సీట్లు వస్తాయని తెలిపింది. ఎంపిక చేసుకున్న ప్రదేశాలలో ట్యాంపరింగ్ జరిగినట్లు ఆంధ్రప్రదేశ్ ప్రజలకు అనుమానాలున్నాయని కేతి రెడ్డి ఆరోపించారు.


# ఎన్ డిఏ గెలుపు దేశ ప్రగతికి మలుపు

**- జేడియు ఆంధ్రప్రదేశ్ ప్రధాన కార్యదర్శి నల్లపనేని సంభశివ రావు**

**గుంటూరు:** ఎన్ డిఎ గెలుపు దేశ ప్రగతికి మలుపు అని యునైటెడ్ జనతదాల్ (జేడియు) ఆంధ్రప్రదేశ్ ప్రధాన కార్యదర్శి నల్లపనేని సాంబశివ రావు, జేడియు శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు బూరగపు రాజేశ్వర్ రావు నేడొక సంయుక్త ప్రకటనలో అభినందనలు తెలిపారు.కేంద్రంలో తిరిగి ఎన్డియే కూటమి గెలుపొంది ముచ్చటగా మూడవసారి తిరిగి ప్రదానిగా నరేంద్ర మోడీ నేతృత్వం లో ప్రభుత్వం ఏర్పాటు కాబోతున్న నేపద్యం లో ఎన్ డి ఎ కూటమి తరుపున గెలుపొందిన అభ్యర్తులకు వారు శుబాకాంక్షలు తెలిపారు.ఎన్ డిఎ కూటమి బాగస్వామి అయిన జేడియు ప్రభుత్వ ఏర్పాటులో కీలకపాత్రను పోషించడం, పట్ల తమ పార్టీ అధినేత నితీష్ కుమార్ కు వారు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ప్రధానిగా నరేంద్ర మోడీ నేతృత్వం లో భారత దేశం మరింతముందుకు వెల్లగలదని,ప్రపంచంలో అగ్రగామిగా నిలబదగలదన్న ఆశాబానాన్ని వారు వ్యక్తం చేసారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వం లో ఈ సారి తప్పని సరిగా ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా లభించగలదన్న విశ్వాసాన్ని వ్యక్తం చేసారు. తమ పార్టీ నేతృత్వం లో త్వరలో ప్రతినిధుల బృందం దిల్లికి వెళ్లి నితీష్ కుమార్ ను కలిసి అభినందనలు తెలుపడం తో పాటు ఏపి కి ప్రత్యేక హోదా ఇవ్వడం కోసం మద్దతు ఇవ్వాలని కోరనున్నట్లు సాంబశివ రావు తెలిపారు.

# హోమియోపతిక్ మెడికల్ ఆస్పత్రిలో పెచ్చులు ఊడిన పైకప్పు

**- మెడికల్ విద్యార్థినిలు తీవ్రంగా గాయపడ్డారు.**



**హైదరాబాద్** భాగ్యనగరంలోని రామంతాపూర్ లోని గవర్నమెంట్ హోమియోపతిక్ మెడికల్ ఆస్పత్రిలో పైకప్పు పెచ్చులు ఊడి పడడంతో ఇద్దరు మెడికల్ విద్యార్థినిలు తీవ్రంగా గాయపడ్డారు. రామంతాపూర్ లోని డి.కే గవర్నమెంట్ హోమియోపతిక్ మెడికల్ హాస్పిటల్లో పేషెంట్ వార్డ్ లోని పైకప్పు పెచ్చులు ఊడి ఇద్దరు పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థినిలపై పడ్డాయి. ఇద్దరు గాయపడడంతో ఆస్పత్రికి తరలించారు. గాయపడిన వారిలో ఇద్దరి పరిస్థితి విషమం ఉందని ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి.

# జాతీయ పక్షి నెమలిని చంపి కాల్చుకు తిన్న యువకులు



**వికారాబాద్** ఇద్దరు యువకులు సరదాగా వేటకు వెళ్లారు. ఆ యువకులకు జాతీయ పక్షి నెమలి కనిపించడంతో చంపి కాల్చుకు తిన్నారు. ఈ సంఘటన వికారాబాద్ జిల్లా చౌడపూర్ మండల పరిధిలో జరిగింది. ఇద్దరు యువకులు కుందేళ్ల వేటాడానికి అడవికి వెళ్లారు. వాళ్లకు నెమలి కనిపించడంతో వేటాడారు. దానిని చంపిన తరువాత నిప్పులపై కాల్చుకొని భోజనం చేశారు. ఈ విషయం అందరికీ తెలియడంతో అటవీశాఖ అధికారులకు తెలిసింది. అటవీ శాఖ అధికారులు రంగంలోకి దిగి యువకులపై కేసు నమోదు చేశారు. పోలీసులు, అటవీ శాఖ అధికారులు ఘటనా స్థలానికి వెళ్లి ఆధారాలను సేకరించే పనిలో పడ్డారు.

# ఆయుష్ యోగా ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఫరూక్ కు ఘన సన్మానం

ఆయుష్ యోగా కేంద్రం ఆధ్వర్యంలో ఆయుష్ యోగ గురువు ఆనంద్ గురూజీ ఆధ్వర్యంలో స్థానిక టిడిపి కార్యాలయంలో నంద్యాల ఎమ్మెల్యే ఫరూక్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో టిడిపి నాయకులు, కౌన్సిలర్ శ్యాంసుందర్ లాల్, మాజీ కౌన్సిలర్ ఎలిశెట్టి హరినాథ్, న్యాయవాది అడ్డగాళ్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆనంద్ గురూజీ మాట్లాడుతూ ఎటువంటి భేషజాలకు పోకుండా సాదా సీదాగా ఉండే వ్యక్తి ఫరూక్ అని, ఎన్ని ఉన్నత పదవులు అలంకరించినా ఒక మామూలు నాయకుడిలాగే ఉండడం ఆయనకే చెల్లిందన్నారు. ఆయన తన సొంత ఆస్తులను నంద్యాల అభివృద్ధికి ఇవ్వడం అభినందనీయమన్నారు. రాబోయే రోజుల్లో ఫరూక్ మంత్రిగా ఎదిగి నంద్యాల అభివృద్ధికి కృషి చేస్తూ, తన పదవికి మరింత వన్నె తేవాలని కోరారు.

అలాగే ఈనెల 21న యోగా డే సందర్భంగా ఆయుష్ యోగ కేంద్రాన్ని సందర్శించాలని కోరారు. ఎమ్మెల్యే ఫరూక్ మాట్లాడుతూ తనకు మద్దతిచ్చిన ఆనంద్ గురూజీ, కౌన్సిలర్ ఖండే శ్యామ్ సుందర్ లాల్ లకు ధన్యవాదాలు తెలుపుతూ నంద్యాల ప్రజల సహకారం మరువలేనిదని, ప్రజలకు తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. అలాగే తాను ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటానని, తన సేవలను వినియోగించుకోవాలని ఫరూక్ కోరారు. అనంతరం ఆనంద్ గురూజీ, కౌన్సిలర్ శ్యామ్ సుందర్ లాల్ ఆధ్వర్యంలో యోగ సభ్యులు ఫరూక్ ను ఘనంగా శాలువా, పూలమాలలతో సత్కరించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆనంద్ గురూజీ సతీమణి సులోచన, యోగా సభ్యులు వసుమతి, నాగరాజు, ఆంజనేయులు, శీను, రాము, టీచర్ జ్యోతి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌ను ఆదరించిన ప్రజలకు కృతజ్ఞతలు

**- ఎమ్మెల్యే విజయ రమణారావు**



**పెద్దపల్లి** లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ ను ఆదరించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు. శుక్రవారం ఆయన ఆర్ కే గార్డెన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోడీ మోసాలపై కాంగ్రెస్ ఆధ్వర్యంలో పోరాడుతామని, 10ఏళ్ల పాలనలో దేశంలోని సామాన్య ప్రజలకు ప్రధానిగా మోడీ ఏం చేశారని ప్రశ్నించారు. ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన మోడీ యువతను మోసం చేశారని విమర్శించా రు. యువశక్తిని నిర్వీర్యం చేసిన బీజేపీకి దేశంలో ఆదరణ తగ్గిందన్నారు. రాహుల్ పోరాటం ఫలించిందన్నారు.రాహుల్ భావి భారత ప్రధాని కావడం ఖాయమన్నారు. గింజ కటింగ్ లేకుండా ధాన్యం కొనుగోలు చేసినట్లు, 3 రోజుల్లోనే ధాన్యం డబ్బులు చెల్లించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఐదు కిలోలు, ఆరు కిలోల కటింగ్ ఉండేదని తమ ప్రభుత్వ హయాంలో ఒక గింజ కూడా కటింగ్ లేకుండా ధాన్యం కొనుగోలు చేయడంతో పాటు రైతుల ఖాతాల్లో 90శాతం డబ్బులు వేశామన్నారు. సమావేశంలో పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాప్రశ్న



## తప్పిపోయిన బాలుడు క్షేమంగా ఇంటికి

**మేడ్చల్** బాలానగర్ పోలీసుస్టేషన్ పరిధిలో గురువారం రాత్రి 8 గంటల ప్రాంతంలో పదేళ్ళ ఓ బాలుడు మిస్సింగ్ కలకలం రేపింది. సమాచారం అందుకున్న బాలానగర్ సీఐ నవీన్ కుమార్ వెంటనే సిబ్బందిని అప్రమత్తం చేసి గంటల వ్యవధిలోనే మిస్సింగ్ కేసును ఛేదించారు. బాలానగర్ పోలీస్ స్టేషన్ పరధిలోని ఏపీహెచ్ కాలనీ నివసితుడు ఎలిమినేటి రాజశేఖర్ రెడ్డి కుమారుడు ఎలిమినేటి కృతిక కళ్యాణ్ రెడ్డి (10), గురువారం సాయంత్రం ఆడుకుంటానని ఇంటి నుంచి వెళ్లి కనిపించకుండా పోయాడు. దీంతో బాలుని తల్లిదండ్రులు పోలీసులకు కంప్లైంట్ చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు సీసీ ఫుటేజ్ ఆధారంగా గాలింపు చేపట్టారు. సైకిల్ పై గండిమైసమ్మ వైపు వెళ్లినట్లు గ్రహించిన పోలీసులు. కేసును కొద్దీ గంటల్లో ఛేదించి, బాలుని క్షేమంగా తల్లిదండ్రులు అప్పగించారు. బాలుని కుటుంబసభ్యులు క్షేమంగా తమ కొడుకును అప్పగించినందుకు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు

## అంగన్వాడి టీచర్లు ఆయమ్మలు ధర్నా

### - జీవో నెంబర్ 10 రద్దు చేయాలని డిమాండ్

**హైదరాబాద్** రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ ఉపాధ్యాయుల సమస్యలను పట్టించుకోవడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని అంగన్వాడి రాష్ట్ర అధ్యక్షురాలు సునీత పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుండి పెద్ద ఎత్తున హైదరాబాద్ నగరంలోని యూసఫ్ గూడా లో ఉన్న స్త్రీ శిశు సంక్షేమ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం సైతం తమ చేత ఎలాంటి సమయాభావం లేకుండా పనులు తీసుకుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తాము చేస్తున్నటువంటి పనికి తగిన ప్రతిఫలం లభించకపోయినప్పటికీ సామాజిక సేవ భావంతో తాము వీధులు నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎంతోమంది అంగన్వాడి ఉపాధ్యాయులు, ఆయాలు పదవీ విరమణకు దగ్గరగా ఉన్నారని, వారికి తగిన పెన్షన్లు అందేలా చర్యలు తీసుకోవాలని వారు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వేడుకున్నారు.
గత ప్రభుత్వం తమకు మోసం చేసిందని ఈ ప్రభుత్వమైనా జీవో నెంబర్ 10 నీ రద్దుచేసి అంగన్వాడి ఉపాధ్యాయు, ఆయాలకు మేలు జరిగేలా చూడాలని వారి పేర్కొన్నారు.

## హమాలి వేతనాలు పెంచాలని అందోళన


**హైదరాబాద్** హమాలి కార్మికుల వేతనాలు పెంచాలని బేగంబజార్,ఉస్మాన్ గంజ్ లలో విధులు బహిష్కరించి ఆందోళనకు దిగిన హమాలి కార్మికులు.న్యూ ఉస్మాన్ గంజ్ అమాలి సంఘం ఆధ్వర్యంలో ట్రాన్స్పోర్ట్ లో పనిచేస్తున్న హమాలి కార్మికులు ఉస్మాన్ గంజ్ లో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు.ఈకార్యక్రమంలో ఆలిండియా కార్మిక సంఘం అధ్యక్షుడు బాక్రీ,హైద్రాబాద్ కార్మిక సంఘం అధ్యక్షుడు ధన్రాజ్ కార్మికులతో కలసి మార్కెట్ ప్రాంతాలలో ర్యాలీ నిర్వహించి తమ డిమాండ్లను పరిష్కరించాలని నినాదాలు చేశారు. ఈసందర్భంగా బాక్రీ మాట్లాడుతూ..గత 2సంవత్సరాలుగా హమాలిలా కూలీలు పెంచకుండా ట్రాన్స్పోర్ట్ యాజమాన్యాలు నిర్లక్ష్యం చేస్తూ..కార్మికుల పొట్టకొడుతున్నారని మండిపడ్డారు.గత 2సంవత్సరాలుగా 20శాతం కూలీ పెంచాలని అగ్రిమెంట్ ఉన్న... ట్రాన్స్పోర్ట్ హోనర్ అసోసియేషన్ నిర్లక్ష్యం వహిస్తువస్తున్నారని అన్నారు.ట్రాన్స్పోర్ట్ హోనర్స్ అసోసియేషన్ తమ డిమాండ్లు పరిష్కరించకపోతే..తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తమ ఆందోళనలు ఉదృతం చేస్తు.. బేగంబజార్,ఉస్మాన్ గంజ్ మార్కెట్ పూర్తిగా స్తంభింపచేస్తాం అని కార్మికసంఘాలు హెచ్చరించాయి.దీనిపై ప్రభుత్వం, లేబర్ కమిషన్, పోలిస్ అధికారులు స్పందించి తమ డిమాండ్ల పరిస్కారనికి కృషి చేయాలని కోరారు.

## రేవంత్ ఆహంకారంతోనే
## బిజేపీకి ఎనిమిది స్థానాలు

**హైదరాబాద్** రేవంత్ అహంకారంతోనే తెలంగాణలో బిజెపి ఎనిమిది సీట్లు సాధించింది. రేవంత్ అహంకారంతో, అసమర్థత తో నిర్ణయాల వల్లే ఈరోజు రాహుల్ ప్రధాని కాలేకపోయారు. రాష్ట్రంలో జరుగుతున్నది పరిపాలన కాదు రియల్ ఎస్టేట్ వ్యాపారం మాత్రమేననని మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సంహులు అన్నారు. తెలంగాణలో కీలకమైన మాదిగ సామాజిక వర్గాన్ని పక్కన పెట్టారు. రాష్ట్రం మొత్తానికి ముఖ్యమంత్రి లా కాకుండా కేవలం ఆయన సామాజిక వర్గానికి ముఖ్యమంత్రిలా వ్యవహరిస్తున్నారు. మాదిగలను మోసం చేస్తే నష్టం వస్తది అని మొదటి నుంచి చెప్పుకుంటూ వచ్చా.. రేవంత్ పట్టించుకోలేదు. 30 ఏళ్ల పాటు ఎమ్మెల్యేగా చేసిన తనను సెక్రటేరియట్లో ఆరున్నర గంటలు వెయిట్ చేయించారు. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో ఒకే సామాజిక వర్గానికి అధిక సీట్లు కేటాయించారు. వర్గీకరణ బిల్లు పార్లమెంటుకు రాబోతున్న సమయంలో ఒక్క మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఎంపీ కూడా పార్లమెంటులో లేకుండా చేసిన పుణ్యం రేవంతు దేనని అన్నారు.రాజకీయాల్లో కనీస నైతిక విలువలు లేకుండా రాణించలేము. రేవంత్ ఆ విషయాన్ని గ్రహించాలి. కెసిఆర్ ముఖ్యమంత్రి ఓన సమయంలో ఆయన కోసం భవనాలు కట్టుకుంటున్నారని విమర్శించిన రేవంత్ రెడ్డి ఇప్పుడు సీఎం క్యాంప్ కార్యాలయం పేరిట మరో భవనాలు నిర్మించేందుకు ప్రయత్నించడం విడ్డూరంగా ఉంది. అప్పుడే మీకు మేడలు మిద్దెలు కావాల్సి వచ్చాయా అంటూ మండిపడ్డారు.. ముందు వెనక పోలీసులు ఉండడంతో రేవంత్కు కళ్ళు మూసుకుపోతున్నాయి. ముఖ్యమంత్రి మారినప్పుడల్లా నూతన భవనాలు నియమించుకుంటూ పోతే ఎలా అని ప్రశ్నించారు.
ఉమ్మడి రాజధాని ముగియటంతో ఏపీకి కేటాయించిన భవనాలు సైతం స్వాధీనం చేసుకొని వాటిని ఉపయోగించుకోవచ్చు కదా అని సలహా ఇచ్చారు. తాను కాంగ్రెస్ లోనే కొనసాగుతా కాంగ్రెస్ బాగు కోసమే ఈ విషయాలన్నీ చెబుతున్నా అహంకారంతో అపాయింట్మెంట్ ఇవ్వకపోతే నష్టపోయేది రేవంతే. మాదిగలను దూరం చేసుకుంటే రాబోవు ప్రతి ఎన్నికలో ఆ ప్రభావం స్పష్టంగా కనిపిస్తుందని అన్నారు.

### శ్రీశ్రీశ్రీ జగద్గురు ఖాదర్ లింగ స్వామి
## దర్గాలో తెలుగు తమ్ముళ్లు సంబరాలు

- 101కొబ్బరి టెంకాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్న తెలుగు తమ్ముళ్లు...
- అరాచక పాలన నుండి రాష్ట్రనికి విముక్తి కల్పించిన రాష్ట్ర ప్రజలకు ధన్యవాదాలు...
- తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేష్ నాయుడు



**కౌతాళం** కూటమి పార్టీ తెలుగుదేశం పార్టీ అఖండ విజయం కోసం పోరాడి విజయం సాధించిన సందర్భంగా శుక్రవారం మత సమ సామరస్యానికి ప్రీతీకి గా నిలిచిన శ్రీ శ్రీ జగద్గురు ఖాదర్ లింగ స్వామి దర్గా లో 101 టెంకాయలు కొట్టి ప్రత్యేక ఫతేహాలు ధర్మకర్త మున్నాభాష నిర్వహించరు, ఆంధ్రరాష్ట్రనికి ప్రమాణ స్వీకారం చెయ్యబోతున్న నారాచంద్రబాబు నాయుడు ఆయుష్షు ఆరోగ్యము ప్రసాదించాలని భగవంతుడిని కోరుకుంటూ ప్రజలకు మెరుగైన సుభిక్ష సంక్షేమ అభివృద్ధి అందిస్తామని,మోసపోయిన నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు అందిస్తూ,కుంటుపడిన రాష్ట్రన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తామని తెలియజేస్తూ,మండలము నందు ఉన్న కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు నారా చంద్రబాబు నాయుడుకు శుభాకాంక్షలు తెలియజేశారు. కేక్ ను కట్ చేసి ఒకరినొకరు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమములో చెనబసప్ప , వెంకటపతిరాజు, నీలకంఠ రెడ్డి, డా"రాజనందా, జనసేన రామంజిని అన్న ,మారెప్ప అన్న, కరేబసన్నగౌడ్, ముకన్న,గారు,సిద్దయ్య,సోమన్న,నందమూరి బాలయ్య గారి అభిమాని రహిమన్, కాకం రమంజి,చిరు,అమ్ముమలీ,నాభీ ,గురు,గొట్టయ్య, బద్రి,శ్రీరామ్,నాగరాజు, మైబు భారీగా వచ్చిన అభిమానులు పాల్గొన్నారు.

### తాడేపల్లిగూడెంలో పెండింగ్
## పనులను పూర్తి చేయండి

### - కలెక్టర్ సుమిత్ కుమార్‌ను కోరిన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్



**తాడేపల్లిగూడెం:** తాడేపల్లిగూడెం పట్టణ నియోజకవర్గంలో ఉన్న పెండింగ్ పనులకు తక్షణమే గ్రీన్ సిగ్నల్ ఇచ్చి పూర్తిచేయాలని తాడేపల్లిగూడెం కూటమి ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ కోరారు. భీమవరంలోని కలెక్టరేట్ కార్యాలయానికి వెళ్లిన ఆయన కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాడేపల్లిగూడెంలో అత్యంత ప్రాధాన్యమైన రెండో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు పనులను ప్రారంభించేందుకు ఆదేశాలు ఇవ్వాలని, అదేవిధంగా పట్టణంలో అధ్వానంగా ఉన్న రోడ్లు డ్రైనేజీలా ఏర్పాటుపై దృష్టి సారించాలని ఆయన కోరారు. గ్రామాల్లో ప్రజలకు సురక్షిత మంచిని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ సుమిత్ కుమార్ ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ సూచనలకు సానుకూలంగా స్పందించారు.

### కబ్జాదారులంతా కలిసి బద్వేల్‌లో
## మరో పట్టణాన్ని నిర్మాణం చేస్తున్నారు

- రెవెన్యూ కను సన్నల్లో పట్టణ నిర్మాణాలు
- జాతీయ రహదారి - 67 పక్కనే నిర్మాణాలు
- అడిగేవారు లేరు అడ్డుకునే వారు లేరు
- దాదాపు 10 కోట్ల రూపాయలు విలువచేసే ప్రభుత్వ స్థలంలో అక్రమంగా నిర్మాణాలు
- ఎక్కువ శాతం నకిలీ ఇంటి పట్టాలు



**బద్వేలు** బద్వేల్ పట్టణం బద్వేలు గోపవరం మండలాల జంట కలయిక బద్వేల్ కు 5 కిలోమీటర్ల కేవలం దూరంలో గోపవరం మండలం ఉంది గోపవరం మండల రెవెన్యూ కార్యాలయంలో పనిచేసే దాదాపు 95 శాతం మంది ఉద్యోగులు సిబ్బంది బద్వేల్ లోనే నివాసం ఉంటారు గోపవరం రెవెన్యూ కార్యాలయం జాతీయ రహదారి - 67 పక్కనే ఉంది గత రెండు వారాలుగా గోపవరం రెవెన్యూ కార్యాలయం కూతవేటు దూరంలో జాతీయ రహదారి పక్కన కబ్జాదారులు ఇంటి నిర్మాణాలు చేస్తున్నారు దౌర్జన్య పూర్వంగా జరుగుతున్న ఇంటి నిర్మాణాలపై రెవెన్యూ అధికారులు సిబ్బంది కన్నెత్తి చూడలేదు ఇప్పటికీ నిర్మాణాలు జరుగుతూనే ఉన్నాయి అక్రమ నిర్మాణాలపై నాలుగు రోజుల క్రితం సిపిఐ ఆధ్వర్యంలో రెవెన్యూ కార్యాలయాన్ని ముట్టడించి ఆందోళన చేశారు వెంటనే చర్యలు తీసుకుంటామని మండల తాసిల్దార్ చెప్పినప్పటికీ ఆచరణలో ఏమాత్రం ముందడుగు పడలేదు అక్రమ నిర్మాణాల గురించి అధికారులకు ఫిర్యాదు చేయవలసిన సంబంధిత వీఆర్వో ఎందుకు పట్టించుకోవడం లేదు ఎవరికి అంతుచిక్కడం లేదు భారీ స్థాయిలో ముడుపులు దండుకొని రెవిన్యూ సిబ్బంది అటువైపు వెళ్లడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి అందుకు తగ్గట్టుగానే రెవెన్యూ అధికారులు ప్రవర్తిస్తున్నారు దాదాపు రెండు కోట్ల రూపాయలు మేరకు చేతులు మారినట్లు ఆరోపణలు గుప్పుమంటున్నాయి అందుకు తగ్గట్టుగానే రెవెన్యూ అధికారుల నడవడిక ఉంది ఎప్పుడో కొన్ని సంవత్సరాల క్రితం పట్టాలు ఇచ్చినట్లు చెబుతున్నప్పటికీ అప్పటి రాజంపేట ఆర్డిఓ ప్రభుత్వ అవసరాల దృష్ట్యా వాటిని రద్దు చేశారు కానీ ఈ విషయం బయట పడకుండా జాగ్రత్త పడుతున్నట్లు సమాచారం గోపవరం మండలం గోపవరం గ్రామపంచాయతీ సర్వే నెంబర్లు 119 64 65 లో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి రెవెన్యూ అధికారులకు సిబ్బందికి అంతా తెలిసే అక్రమ నిర్మాణాలు చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి అక్రమ నిర్మాణాలు యుద్ధ ప్రాతిపదికపై నిలిపివేయాలని మండల ప్రజలు ముక్త కంఠంతో కోరుతున్న అధికారుల్లో ఏమాత్రం చలనం లేదు ఇంటి పట్టాలు ఉంటే వాటిని అధికారులకు చూపవలసిన బాధ్యత నిర్మాణ దారులకు ఉంది నిర్మాణాలు చేస్తున్నవారు ఆర్థికంగా బలవంతులు అని చెప్పాలి ఆర్థికంగా అన్నీ ఉన్న వీరికి అధికారులు ఎలా ప్రభుత్వ స్థలంలో ఇంటి పట్టాలు ఇచ్చారు అనేది ప్రశ్న ఎప్పుడో రద్దు చేసిన ఇంటి పట్టాలు అడ్డుపెట్టుకొని అక్రమ నిర్మాణాలు చేస్తున్నారు
వీటిలో చాలావరకు నకిలీ ఇంటి పట్టాలు ఉన్నట్లు సమాచారం ఈ విషయాన్ని అక్రమ నిర్మాణాలు చేస్తున్న కొందరు అంగీకరిస్తున్నారు బద్వేలు గోపవరం మండలాల్లో నకిలీ ఇంటి పట్టాలు ఎప్పటినుంచో రాజ్యం ఏలుతున్నాయి ఈ విషయం అందరికీ తెలిసిన బహిరంగ రహస్యం ఎవరిని ఆదర్శంగా తీసుకొని జాతీయ రహదారి పక్కన మరో పట్టణాన్ని నిర్మిస్తున్నారో అంతు చిక్కడం లేదు దాదాపు 10 కోట్ల రూపాయలు విలువచేసే ప్రభుత్వ స్థలం ఇప్పుడు కబ్జాదారుల పరమైంది అందులో రెండు కోట్ల రూపాయలు రెవెన్యూ అధికారులకు సిబ్బందికి ముడుపుల రూపములో వెళ్లినట్లు సమాచారం

## కష్టపడి కాకుండా...ఇష్టపడి చదవాలి

### - ఏపీ నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ దినేష్ శంకర్ రెడ్డి



**తాడేపల్లిగూడెం:** .ప్రతి విద్యార్థి కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే విజయ శిఖరాలను సులువుగా చేరుకోవచ్చని ఏపీ నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి సూచించారు. సంస్థలోని మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో త్రీడి ప్రింటింగ్ టెక్నాలజీపై 8, 9, 10వ తరగతి విద్యార్థులకు ఐదు రోజులుగా నిర్వహిస్తున్న ఉచిత శిక్షణ కార్యక్రమం శుక్రవారం ముగిసింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో దినేష్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు సెలవుల్లో సైతం ఇక్కడకొచ్చి త్రీడి ప్రింటింగ్ నేర్చుకోవడం అభినందనీయమని కొనియాడారు. విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో రాణించాలంటే పాఠ్యాంశాలపై పట్టు సాధించడంతోపాటు నిత్యం ఏదొక కొత్త విషయాన్ని నేర్చుకోవటం బాల్యం నుంచే అలవాటు చేసుకోవాలని చెప్పారు. విద్యార్థులు వేసే ప్రతి అడుగు విజయానికి మెట్టుగా, భవిష్యత్తుకు బాటగా నిలిచినపుడే కలలను సాకారం చేసుకోగలమని వివరించారు. శిక్షణ పొందిన 44 మంది విద్యార్థులకు ధ్రువపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ టి.బాబూరావు, ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ డాక్టర ? కార్తికేయ శర్మ, ఆచార్యులు డాక్టర్ వి.సందీప్ తదితరులు పాల్గొన్నారు.

### బిసి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి
## భూమి కేటాయించండి

### - మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందించిన కాంగ్రెస్ బీసీ సెల్ నాయకులు



మంథని పట్టణ కేంద్రంలోని బీసి కమ్యూనిటి హాల్ నిర్మించుటకు స్థలము కేటాయించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోటికార్ కిషన్ జీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ నాయకులు మంథని మున్సిపాలిటి కమిషనర్ మల్లికార్జున స్వామి కి మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం వినతిపత్రం సమర్పించారు.
ఈ సందర్భంగా గోటికార కిషన్ జీ మాట్లాడుతూ మంథని పట్టణ కేంద్రంలో బీసి కమ్యూనిటీ హాల్ నిర్మాణము కొరకు గతంలో మంథని శాసనసభ్యుడు దుద్దిల్ల శ్రీధర్ బాబు 5 లక్షల నిధులు కేటాయించినరని తెలిపారు. గతంలో కూడా మున్సిపల్ కార్యాలయములో ఇందుకు సంబందించిన వినతి పత్రము ఇవ్వడం జరిగిందని అధికారులు ఎవరు స్పందించలేదన్నారు. మంథని మున్సిపాలిటి పరిధిలో ఐదు గుంటల భూమిని మీ ఆధ్వర్యంలో కేటాయించాలని కోరారు. మంథని మున్సిపాలిటి పరిధిలో భూమి కేటాయించినచో తక్షణము కమ్యూనిటీ హాల్ నిర్మాణము చేపడతామని అందువలన తమరు భూమి కేటాయిస్తు తగు ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు పర్శవేన మోహన్ యాదవ్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు ఆయిలి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు బండారి ప్రసాద్, నాయకులు పింటరి రాజు, కందుకూరి రామ్మూర్తి, రాజేందర్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## బార్ అండ్ రెస్టారెంట్లలో అధికారుల తనిఖీలు

**పెద్దపల్లి ప్రతినిధి :** జిల్లా కేంద్రంలోని బార్ అండ్ రెస్టారెంట్లను మున్సిపల్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ రమాకాంత్ మాట్లాడుతూ వర్షాకాలంలో హోటల్లు ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు రెస్టారెంట్లు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు దోమలు ఈగలు రాకుండా జాగ్రత్త వహించలని, అలాగే కుళ్లిన ఆహార పదార్థాలు నిలువ ఉంచకుండా ప్రతిరోజు శుభ్రమైన ఆహారాన్ని కస్టమర్లకు విక్రయించాలని అన్నారు అలాగే స్వచ్ఛమైన మంచినీటిని ప్రజలకు అందించాలన్నారు. హోటల్లో వ్యర్థ పదార్థాలను నిలువ ఉంచరాదని ప్రతిరోజు వచ్చే మా మున్సిపల్ శానిటేషన్ సిబ్బందికి అందించాలని మీ పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు హోటల్ యజమానులు నాణ్యమైన ఆహారాన్ని అందించని ఎడల వారిపై జరిమానాలు, శాఖపరమైన చర్యలు తీసుకోబడతాయని అన్నారు. పలు రెస్టారెంట్లలో స్వాధీనం చేసుకున్న కుళ్లిన వ్యర్థాలను మున్సిపల్ సిబ్బంది పాతిపెట్టడం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ హెల్త్ అసిస్టెంట్ సంపత్ కుమార్, జూనియర్ అసిస్టెంట్లు డి.రమాకాంత్, సురేందర్, సానిటరీ ఇన్స్పెక్టర్ రామ్మోహన్ రెడ్డి, వార్డ్ ఆఫీసర్ లక్ష్మీనరసయ్య, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడాలతో మానసిక ఉల్లాషం

### - యుద్ధ ప్రాతిపదికన మినిస్టేడియం పనులు
### - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



వేములవాడ క్రీడాలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వం ఉంటుందని ప్రభుత్వ విప్ ,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు.శుక్రవారం వేములవాడ పట్టణంలో టీయూడబ్ల్యూజే143 ప్రెస్ క్లబ్ సౌజన్యంతో సాయి క్రికెట్ టీం వారి ఆధ్వర్యంలో సిరిసిల్ల జిల్లా స్థాయి మెగా క్రికెట్ పోటీలను ప్రభుత్వ విప్ ప్రారంభించారు.వారు మాట్లాడుతూ జిల్లాస్థాయి క్రికెట్ పోటీలకు ఆహ్వానించినందుకు ధన్యవాదాలు తెలిపారు.గ్రామాల్లో గతంలో కబడ్డీ కోకో వాలీబాల్ వంటి క్రీడలను ఆడే వాళ్ళమన్నారు.నేడు ఆధునిక ప్రపంచంలో క్రికెట్ విశ్వవ్యాప్తంగా అందరూ ఆదరిస్తున్నారని అన్నారు. క్రీడలు అడటడం వలన సమస్యలను అధిగమించే ఒక శక్తి ఏర్పడుతుంది,క్రీడాకారుల మధ్య ఒక స్నేహపూర్వక వాతావరణం ఏర్పడుతుందన్నారు.యువత గ్రామాల్లో క్రికెట తో పాటు ఇతర క్రీడల్లో రాణించాలని అన్నారు.మన ప్రాంతంలోని క్రీడాకారులకు ఉపయోగపడేల అసంపూర్తిగా ఉన్న మిని స్టేడియాన్ని యుద్ధ ప్రతిపాదికన త్వరలోనే అందుబాటులోకి తీసుకొస్తామన్నారు.గత కాంగ్రెస్ పార్టీ హయంలో నిధులు మంజూరు అయ్యాయన్నారు.మినీ స్టేడియంలో క్రీడాకారులకు అవసరమైన క్రీడ సామాగ్రిని అందుబాటులోకి తెస్తాం అన్నారు.వేములవాడ పట్టణ యువకులకు క్రికెట్ ఆడటానికి మైదానం కావాలంటే మర్రిపెల్లి ప్రాంతంలో మైదానానికి స్థల పరిశీలన జరుగుతుందన్నారు.ప్రభుత్వంఅన్ని గ్రామాల్లో ఓపన్ జిమ్ లను ఏర్పాటు చేస్తుందన్నారు.దేశ భవిష్యత్తు నేటి యువత చేతిలో ఉందనిచెడు వ్యసనాలకు అలవాటు పడి భవిష్యత్ నాశనం చేసుకోవద్దన్నారు.రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్,గంజాయి రహిత రాష్ట్రంగా మారుస్తోందన్నారు.క్రీడాకారులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందన్నారు.సీనియర్ పాత్రికేయులు లాయక్ పాషా, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రఫీ,మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్,కాంగ్రెస్ నాయకులు సాగరం వెంకటస్వామి చిలక రమేష్ కనికర రాకేష్ తోట లహరి పుల్కం రాజు ముప్పిడి శ్రీనివాస్, అన్నారం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 10న సదరం స్లాట్ బుకింగ్

### - డి.ఆర్.డి.ఓ. ఆర్.రవీందర్

**పెద్దపల్లి ప్రతినిధి:** దివ్యాంగుల వైద్య నిర్ధారణ పరీక్షల కోసం ఈ నెల 10న సోమవారం ఉదయం 11.35 గంటల నుండి మీ- సేవా కేంద్రాల్లో స్లాట్ బుక్ చేసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఆర్.రవీందర్ శుక్రవారం తెలిపారు. క్రొత్తగా సదరం సర్టిఫికేట్ కావాల్సిన వారు, తాత్కాలిక సదరం సర్టిఫికేట్ ఉన్నవారు రెన్యువల్ కొరకు దరఖాస్తులు చేసుకోవాలని, మానసిక అంగ వైకల్యం, బుద్ధి మాన్యం ఉన్న వారు జూన్ 13న నిర్వహించు క్యాంప్ స్లాట్ కొరకు, దృష్టి లోపం, వినికిడి లోపం ఉన్నవారు జూన్ 20న నిర్వహించు క్యాంప్ స్లాట్ కొరకు, శారీరక అంగ వైకల్యం గలవారు జూన్ 27నాటి క్యాంప్ స్లాట్ కొరకు జూన్ 10న ఉదయం 11-35 గంటల నుండి మీ సేవా కేంద్రాల్లో స్లాట్ నమోదు చేసుకోవాలని, స్లాట్ బుకింగ్ అనంతరం మెడికల్ క్యాంపులకు వచ్చే సందర్భంలో దరఖాస్తుదారులు మీసేవ సదరం స్లాట్ బుకింగ్ రసీదుతో పాటు వికలాంగత్వ పరీక్షా కాపీ, ఆధార్ కార్డు జిరాక్స్, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, వ్యక్తిగత మెడికల్ రిపోర్ట్ లను తీసుకొని రావాలని డి.ఆర్.డి.ఓ. ఆర్.రవీందర్ తెలిపారు.

# నోరు తెచ్చిన తంటా....

**విజయవాడ :** నోరు మంచిదైతే.. ఊరు మంచిదవుతుంది. ఇది సామెత. ఇప్పుడీ వ్యాఖ్యలు పర్ఫెక్ట్‌గా సూటవుతాయి వైసీపీ నేతలకు. బూతులు మాట్లాడితేనే నేతలమవుతామనుకున్నారో.. లేక అధినేత మెప్పు కోసం మాట్లాడారో తెలీదు కానీ.. వారు మాట్లాడిన బూతులు.. కొట్టిన తొడలు.. తిప్పిన మీసాలు.. వైసీపీకి కోలుకోలేని దెబ్బకు ఒక కారణమైందా? మంత్రుల నోటి దురుసే వైసీపీ ఇమేజ్‌ను డ్యామేజ్ చేసిందా ?వీరంతా అధికార వైసీపీ నేతలు. ఒకరు తప్ప అందరూ మంత్రులుగా పదవుల్లో కొనసాగిన వారే. ఇది వారి తీరు. అద్దూ అదుపు లేదు? ఏం మాట్లాడుతున్నారో, ఏం ట్వీట్ చేస్తున్నారో సోయి లేదు.. ఎలాపడితే అలా నోరుజారారు. ప్రత్యర్థి పార్టీ నేత అయితే చాలు.. నోటికి ఎంత మాట వస్తే అంత మాటే. తిట్లు, బూతులు, శాపనార్థాలు.. ఇలా వీటిని ఓ బ్రాండ్‌గా మార్చేసిన వారిలో వీరి పాత్ర అస్సలు మరువలేం.నిజానికి విమర్శలు, ఆరోపణలు ప్రజాస్వామ్యంలో సహజం. బట్ మన పొలిటీషియన్స్ ఆ రేంజ్‌ను దాటి పోయారు. బూతే మంత్రం, బూతే తంత్రం అన్నట్లుగా దూసుకెళ్లారు. ఇందులో విపక్ష నేతలు కూడా ఉన్నారు. వారిది కూడా తప్పే. బట్ అధికార పార్టీలో ఉండి.. అది కూడా కీలక పదవుల్లో ఉన్నప్పుడు మరింత బాధ్యత పెరుగుతోంది. మరింత జాగ్రత్త అవసరం. కానీ దానిని ఎవరూ పట్టించుకోలేదు. ఒకరిని మించి ఒకరు రెచ్చిపోయారు. ప్రజలు వింటున్నారు.. ఏమనుకుంటారో అనే స్పృహలేకుండా చెలరేగిపోయారు.ప్రజాస్వామ్యంపై కనీస అవగాహన ఉండదు. జనానికి పనికొచ్చే పనులు చేయాలని ఉండదు. మాటలతో మభ్యపెట్టి, బూతులతో లేనిది ఉన్నట్టు, ఉన్నది లేనట్టు జనాన్ని భ్రమపెట్టే ప్రయత్నంలో నేతలు మునిగిపోయారు. కానీ ప్రజలు కూడా మరింత తెలివిగలవారు అనే విషయాన్ని మరిచిపోయారు. ఈ గోలంతా చూసి, జనాలు మొదట నవ్వుకున్నారు. బూతుల పంచాంగం వినలేక ఆ తర్వాత విసిగిపోయారు. రాను రాను ఇది వారిపై.. అధికార పార్టీపై వ్యతిరేకతను పెంచసాగాయి. కానీ ఈ విషయాలను పార్టీ పెద్దలు కనిపెట్టలేకపోయారు. నేతలను కంట్రోల్ చేయడంలో ఫెయిల్ అయ్యారు. ఒకానొక సమయంలో వారే ఈ నేతలను ఎంకరేజ్ చేస్తున్నారా? అనే డౌట్ కూడా ప్రజల్లో మొదలైంది.నిజానికి ఏపీలో పరిష్కరించాల్సిన సమస్యలు చాలా ఉన్నాయి. రోజురోజుకూ తమ కష్టాలు పెరుగుతున్నాయి.. వాటిని పట్టించుకోకుండా.. మా పర్సనల్ పంచాయితీలేంటి అన్న భావన ప్రజల్లో మొదలైంది. ఆకరికి ప్రజలకు ఏదో ఒక మంచి పని చేసి ఎన్నికల్లో ఓట్లడగాలనే విషయాన్ని కూడా నేతలు మరిచారు. ఆ పార్టీని తిడితే చాలు ప్రజలు మళ్లీ పట్టం కడతారు అనుకున్నారు. అందుకే పాజిటివ్ ప్రచారం కంటే.. నెగటివ్ ప్రచారాన్నే ఎక్కువగా నమ్ముకున్నారా? బోల్తా పడ్డారు.ఏపీ మాజీ మంత్రి కొడాలి నానిని నిస్సందేహంగా బూతుల మంత్రి అంటూ టీడీపీ నేతలు సెటైర్లు వేశారు. అటు కొడాలి కూడా మంత్రి పదవిలో ఉన్నా, లేకున్నా ఎక్కడా తగ్గినట్టు కనిపించలేదు. అంబటి రాంబాబు సెటైర్లు.. అనిల్ కుమార్ యాదవ్ పంచ్‌లు.. రోజా వెటకారం.. ఇలానే సాగిపోయింది వైసీపీ పాలన.వైసీపీ పాలనలో శాసనసభ పరిస్థితి కూడా దిగజారిపోయిందనే చెప్పాలి. గతంలో ఆఫ్ ది రికార్డ్ లో ఎలా ఉన్నా, అసెంబ్లీ కాస్త పవిత్రంగా ఉండేవాళ్లు. ఇప్పుడు అక్కడ కూడా అతి చేయడం కామన్ అయిపోయింది. ఏ నేత మాటలకు బీప్ వేసుకోవాలో తెలియని పరిస్థితి.పార్టీల కీలక నేతలే ప్రత్యర్థులపై.. నోరు పారేసుకుంటుంటే? కింది స్థాయి నేతలు, కార్యకర్తలు కూడా అలాంటి భాషే వాడుతారు. వాడారు కూడా. దీంతో మొత్తం వాతావరణమే రచ్చ రచ్చగా మారింది. నేతల బూతు పురాణంతో ప్రజా సమస్యలు మరుగున పడిపోయాయి.. ప్రత్యర్థుల్ని తిట్టడం మీద ప్రజా ప్రతినిధులు చూపించిన శ్రద్ధ కాస్తైనా ప్రజల మీద, వారి సమస్యల పరిష్కారం మీద చూపిస్తే.. ఇప్పుడు ఈ పరిస్థితి వచ్చేది కాదు.సొసైటీలో రాజకీయ పార్టీలకు చాలా బాధ్యత ఉంటుంది. చట్టసభల్లో ఉండే సభ్యులకైతే అంతకు మించి ఉంటుంది. కానీ అంతటి పవిత్ర బాధ్యతలో ఉన్నవాళ్లు.. ప్రజలు ఏమనుకుంటారో అనే భావనే లేకుండా.. నోరు పారేసుకోవడం రాజకీయాల్లో పైత్యానికి పరాకాష్టగా మారింది. అందుకే ప్రజల్లో ఓ ఏవగింపు మొదలైంది. అదే ఆ నేతలను ఇప్పుడు అధికారానికి దూరం చేసింది.

# తెలుగు ఎంపీలే కోటీశ్వరులు

**గుంటూరు :** దేశంలోని కొత్తగా ఎన్నికైన ఎంపీల్లో అందరికన్నా ధనవంతులు తెలుగు రాష్ట్రాల్లోనే ఉన్నారు. లోక్ సభ ఎన్నికలకు నామినేషన్లు దాఖలు చేసినప్పుడు ఆయా అభ్యర్థులు వెల్లడించిన వివరాల ప్రకారం.. టాప్ ధనవంతుడిగా గుంటూరుకు చెందిన టీడీపీ నేత పెమ్మసాని చంద్రశేఖర్ నిలిచారు. ఆ తర్వాతి స్థానంలో తెలంగాణకు చెందిన బీజేపీ నేత కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఉన్నారు. తాజాగా ముగిసిన లోక్ సభ ఎన్నికల్లో వీరు ఇద్దరూ గెలవడంతో అత్యంత ధనవంతుడైన ఎంపీగా పెమ్మసాని నిలవగా.. బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి రెండో స్థానంలో ఉన్నారు.ఇటీవల జరిగిన ఏపీ ఎన్నికలలో టీడీపీ కూటమి విజయం సాధించింది. 164 అసెంబ్లీ, 21 ఎంపీ సీట్లు కైవసం చేసుకుంది. గుంటూరులో ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసిన పెమ్మసాని చంద్రశేఖర్ గెలవడంతో దేశంలోనే ఆయన అత్యంత ధనిక ఎంపీగా నిలిచారు. ఆయన తన ఆస్తులను రూ. 5,705 కోట్లుగా ఎన్నికల అఫిడవిట్ లో ప్రకటించారు. పెమ్మసాని ప్రొఫెషన్ డాక్టర్. అయితే, ఆయన ఇలా రూ.వేల కోట్లకు ఎలా అధిపతి అయ్యారనేది అందరిలోనూ ఆసక్తిగా మారింది. పెమ్మసాని తన అఫిడవిట్ లో పేర్కొన్న వివరాల ప్రకారం.. తన పేరుపై ఉన్న ఆస్తులు రూ.2 వేల కోట్ల పైచిలుకే. తన భార్య కోనేరు శ్రీరత్న పేరు మీద మరో రూ.2 వేల కోట్ల పైనే ఆస్తులు ఉన్నాయి. కుమారుడు అభినవ్ పేరు మీద దాదాపు రూ.500 కోట్ల ఆస్తులు.. కుమార్తె సహస్రకు మరో రూ.500 కోట్ల దాకా ఆస్తులు ఉన్నట్లు పెమ్మసాని అఫిడవిట్‌లో బయటపెట్టారు. ఇవికాక, రూ.72 కోట్ల విలువైన భూములు, బిల్డింగులు, తన భార్య పేరు మీద రూ.34.82 కోట్ల విలువైన భూములు ఉన్నట్లు పేర్కొన్నారు. ఓ రైతు కుటుంబానికి చెందిన పెమ్మసానికి ఇన్ని ఆస్తులు ఎలా వచ్చాయనేది ఆసక్తిగా మారింది.పెమ్మసాని చంద్రశేఖర్ కు అన్ని ఆస్తులు ఎలా వచ్చాయనే విషయం ఆయనే కొన్ని ఇంటర్వ్యూల్లో చెప్పారు. తెనాలి సమీపంలోని బుర్రిపాలెం సొంతూరు. మధ్య తరగతి కుటుంబంలోనే జన్మించారు. డాక్టర్ కావాలనే ఉద్దేశంతో 1993-94లో ఉస్మానియాలో సీటు సాధించారు. కష్టపడి చదువుకుని విదేశాలకు వెళ్లి.. అక్కడ తన ప్రతిభతో బిజినెస్‌లు చేశారు. 2000 ఏడాదిలో అమెరికాకు వెళ్లి.. జాన్స్ హాప్కిన్స్ యూనివర్సిటీలో ఐదేళ్లపాటు మెడికల్ టీచింగ్ ఫ్యాకల్టీగా ఉండేవారు.తాను సొంతంగా తయారు చేసిన మెడికల్ నోట్స్‌ను తక్కువ ధరకు ఆన్ లైన్‌లో అందించేవారు. అలా ఆదరణ బాగా దక్కింది. అలా యూ వరల్డ్ ఆన్‌లైన్ ట్రైనింగ్ సంస్థను పెమ్మసాని మొదలుపెట్టారు. దీని ద్వారా నర్సింగ్, ఫార్మసీ, లా, బిజినెస్, అకౌంటింగ్ విభాగాల్లో లైసెన్సింగ్ పరీక్షలకు ట్రైనింగ్ ఇచ్చేవారు. పెమ్మసాని ఫౌండేషన్ ను ఏర్పాటు చేసి ఎన్నారైలకు ఫ్రీగా వైద్య సేవలు అందించేవారు. వైద్య రంగం, దాని అనుబంధ రంగాల్లో అత్యధిక వ్యాపారాలు చేస్తున్నారు.అలాగే, తెలంగాణ నుంచి బీజేపీ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర రెడ్డి రూ.4,568 కోట్లతో రెండో ధనిక ఎంపీగా నిలిచారు. ఈయన కొండా వెంకట రంగారెడ్డి (రంగారెడ్డి జిల్లాకు ఈయనే పేరే) మనుమడే కాక, అపోలో హాస్పిటల్స్ వ్యవస్థాపకుడు ప్రతాప్ సి.రెడ్డికి అల్లుడు. ఈయన 2024 ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్న ఆస్తులు కూడా భారీగా పెరిగాయి. తాను గత పదేళ్ల క్రితం అఫిడవిట్ వివరించిన ఆస్తులకు, ఇప్పటికి చాలా పెరుగుదల ఉంది. 2019లో కూడా కొండా ఇదే నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడారు. అప్పటి అఫిడవిట్ లో తన ఆస్తులు రూ.895 కోట్లు అని అఫిడవిట్ లో పేర్కొన్నారు. 2014లో టీఆర్ఎస్ పార్టీ తరపున గెలిచినప్పుడు తన ఆస్తులను రూ.528 కోట్లుగా వెల్లడించారు. 2019లో పోలిస్తే ఈ 5 ఏళ్ల వ్యవధిలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆస్తుల విలువ 410 శాతం పెరిగినట్లుగా అర్థం అవుతోంది.చేవెళ్ల బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచిన కొండా విశ్వేశ్వర్ రెడ్డికి అత్యధిక శాతం మెడికల్ రంగంలోనే చాలా పెట్టుబడులు ఉన్నాయి. కొండా విశ్వేశ్వర్ పేరు మీద రూ.1,178.72 కోట్ల ఆస్తులు, ఆయన భార్య సంగీత రెడ్డి పేరు మీద రూ.3,203.90 కోట్ల మేర ఆస్తులు ఉన్నాయి. అపోలో ఆసుపత్రిలోనే ఎకంగా రూ.2,577 కోట్ల విలువైన షేర్లు ఉన్నాయి. చిత్తూరు జిల్లాలో 85 ఎకరాల వ్యవసాయ భూమి, చేవెళ్ల, హైదర్షాకోట్, స్నేహిత హిల్స్‌లో సాధారణ భూములు, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్‌లో కమర్షియల్ భవనాలు వీరికి ఉన్నాయి. ఇంకా మరెన్నో ఆస్తులు ఉన్నాయి.

# నంద్యాల భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో సంబరాలు..

ఈరోజు నంద్యాల జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నంద్యాల జిల్లా కోఆర్డినేటర్ అభిరుచి మధు ఆధ్వర్యంలో రాష్ట్రంలోనూ మరియు కేంద్రంలోనూ ఎన్డీఏ కూటమి విజయదుంబిధిని మోగించిన సందర్భంగా మరియు మూడోసారి శ్రీ నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా ఏకగ్రీవంగా ఎన్నిక కాబడిన సందర్భంలో బిజెపిపార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చి, స్వీట్స్ పంచి,సంబరాలు జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కసిటి కృష్ణమూర్తి, స్వామి రెడ్డి బాలముని, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షులు స్వాతి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, అరుణ, ఉపేంద్ర రెడ్డి,లక్ష్మీరెడ్డి ఇనుగురు రమేష్ బాబు,గాండ్ల ఈశ్వర్, సాయి, నాగమద్దిలేటి, మోహన్ రెడ్డి,రామ్ సుబ్బారెడ్డి, గురుబ్రహ్మం, చల్ల మధు,,భరత్ షణ్ముఖ, శివయ్య, లక్ష్మీనరసింహ, శ్రీనాథ్,సుబ్బారావు, మల్లేశ్వర్ గౌడ్ నాగేంద్రబాబు, ప్రశాంత్,కేదార్నాథ్ సాయి మనోజ్,సుభాష్, భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది

# మూడు రాజధానులకు ప్రజలు..నో

**గుంటూరు :** ఎన్నికల్లో జగన్ రికార్డు సృష్టించారు. దేశమంతా ఏపీ వైపు చూసేలా దిమ్మతిరిగే విజయం సాధించారు. 2024 ఎన్నికల్లోను రికార్డును కొనసాగించారు. అయితే అది విజయం గా కాదు.. ఓటమిలో. గత ఎన్నికల్లో చరిత్రలో మరెవ్వరూ సాధించరేమో అన్నంత రీతిలో భారీ విజయాన్ని సొంతం చేసుకున్నారు. ఇప్పుడు చరిత్రలో మరెవ్వరూ ఇంతలా ఓటమి చెందరేమో అన్న రీతిలో ఘోర పరాజయం పొందారు. 151 సీట్లు సాధించిన వైసిపి.. ఈసారి 164 సీట్లు కోల్పోయింది. 2019లో ఆయనపై జనం నమ్మకం పెట్టుకోగా.. ఇప్పుడు ఆ నమ్మకం ఎటో వెళ్లిపోయింది. ఆ విశ్వాసం కరిగిపోయింది. నేను చేసిన మేలు, ఇచ్చిన పథకాలు ఎటు వెళ్లిపోయాయి అంటూ జగన్ నిర్వేదం వ్యక్తం చేసేదాకా పరిస్థితి వచ్చింది.అమరావతి రాజధాని అంశం ఎక్కువగా ప్రభావం చూపింది. ఆ రెండు జిల్లాలే సరి కదా.. ఏం జరుగుతుంది లే అన్న ధీమా మూల్యానికి కారణమైంది. పోనీ మూడు రాజధానులకైనా ముందడుగు పడిందంటే అదీ లేదు. రాజధాని లేని రాష్ట్రం గా ఏపీ అవతరించింది. అమరావతి స్మశానమైంది. కాదు కాదు అలా మంత్రులు ప్రకటించారు. మూడున్నర సంవత్సరాలుగా అమరావతి రైతుల ఆర్తనాధాలను ప్రజలు చూశారు. తమ సొంత ప్రాంతానికి రాజధాని వస్తుందంటే ఉత్తరాంధ్రులు స్వాగతించలేదు. తమ నుంచి రాజధానిని దూరం చేశారని రాయలసీమ వాసులు ఆక్రయించారు. మూడు ప్రాంతాల ప్రజలు అమరావతి విషయంలో వైసీపీ ప్రభుత్వ నిర్ణయాన్ని ముక్తకంఠంతో ఖండించారు. తమ ఓటుతో బుద్ధి చెప్పారు.రాష్ట్ర ప్రజలకు ఎంతో మంచి చేశాను అన్నది జగన్ వాదన. ఒకవిధంగా చెప్పాలంటే వర్ణించలేని బాధ కూడా. జనాన్ని మోసం చేసిన నాయకులు ఉన్నారు కానీ.. జనం చేతిలో మోసపోయింది తానే అన్నట్టు జగన్ ప్రకటించడం ఆయన నిస్సహాయ స్థితికి కారణం. ఆ పరిస్థితి కూడా ఆయనే కారణం. ఆయన స్వయంకృతాపం. ప్రధానంగా జనం భయపడ్డారు. జగన్ పాలనలో కొంత అయితే.. విపక్షాల దుష్ప్రచారంతో మరికొంత. ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడితే ఎవరేం చేస్తారో నన్న భయం ప్రజలను వెంటాడింది. అందుకు తగ్గట్టుగానే మాట్లాడిన వారికి సిఐడి పట్టుకెళ్ళింది. విపక్ష నేతలపై ఉక్కు పాదం మోపింది. అరెస్టుల ప్రభావం కూడా సామాన్య జనాల్లో భయానికి కారణం అయ్యింది.సంక్షేమ పథకాలు ఇస్తేనే సరిపోదు. అభివృద్ధి కూడా కావాలి అన్నది ప్రజల అభిమతం. మాట తప్పడు మడమ తిప్పడు అన్న మంచి పేరు జగన్ పై ఉన్నా.. ప్రత్యేక హోదా విషయంలో మాట తప్పారు. మద్య నిషేధ విషయంలో మాట తప్పరు. సిపిఎస్ రద్దు పైన మాట తప్పారు. ఈ మూడు సహేతుక కారణాలు చాలు జగన్ ఓటమికి. సంక్షేమ పథకాలమాటున ఈ మూడు హామీలు కొట్టుకుపోతాయని జగన్ భావించారు. కానీ అవే విశ్వరూపం చూపాయి. ప్రజల్లో ఆగ్రహానికి కారణం అయ్యాయి.మేము నగదు పంచాం. చెప్పేందుకు వాలంటీర్లు ఉన్నారు. మాకంటూ ప్రత్యేక ఓటర్లు ఉన్నారు.. ఇలా ఏవేవో చెప్పుకొని సొంత పార్టీ మనుషులను నమ్మలేదు. ప్రాధాన్యం ఇవ్వలేదు. పైగా అధినేతను కలవాలంటే కట్టడి. అపాయింట్మెంట్ దొరకాలంటే అతి కష్టం. ఇటువంటి అంశాలన్నీ అధికార పార్టీ నేతల్లో అసంతృప్తికి దారితీసాయి.తామే అభ్యర్థులం అన్న రీతిలో గత ఎన్నికల్లో వైసీపీ శ్రేణులు గట్టిగానే పోరాడాయి. కానీ అధికారంలోకి వచ్చాక వాలంటీర్లే అన్ని అయ్యారు.

ద్వితీయ శ్రేణి నాయకత్వాన్ని పట్టించుకునే వారు కరువయ్యారు. అసలు ఎమ్మెల్యేలే ఉత్సవ విగ్రహాలుగా మారారు అన్న ఆరోపణలు వచ్చాయి.ఇవన్నీ ఓటమికి కారణాలే.

**ప్రజా అంగీకారం లేదు - అమర్ నాథ్ :** ఏపీలో వైసీపీకి దారుణ పరాజయం ఎదురయ్యింది. అక్కడా ఇక్కడా అన్న తేడా లేదు. అన్నిచోట్ల అదే పరిస్థితి. కొన్ని జిల్లాల్లో అయితే వైట్ వాష్ చేసింది. ఉత్తరాంధ్రలో అయితే రెండు స్థానాలకు పరిమితం అయ్యింది. దీంతో రకరకాల అంశాలు తెరపైకి వస్తున్నాయి. ముఖ్యంగా మూడు రాజధానులకు ప్రజలు హర్షించలేదని స్పష్టమైంది. రాజధాని ప్రతిపాదిత ప్రాంతంలో కూడా ప్రజలు మద్దతు తెలపలేదు. అమరావతిలో కూడా ఆదరణ దక్కలేదు. దీంతో వైసీపీలోనే రాజధాని అంశంపై స్వరం మారుతోంది.2014లో టిడిపి అధికారంలోకి వచ్చిన తరువాత అమరావతి రాజధానిని ఎంపిక చేసిన సంగతి తెలిసిందే. దాదాపు 33 వేల ఎకరాలను రైతులు స్వచ్ఛందంగా ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. దాదాపు 7వేల కోట్లతో వివిధ నిర్మాణ పనులు కూడా ప్రారంభం అయ్యాయి. ప్రపంచానికి తలమానికంగా అమరావతి రాజధాని నిర్మిస్తామని నాడు చంద్రబాబు చెప్పుకొచ్చారు. అయితే పనులు జరుగుతుండగానే 2019 ఎన్నికలు వచ్చి పడ్డాయి. ఆ ఎన్నికల్లో టిడిపి ఓడిపోవడం, వైసిపి అధికారంలోకి రావడం చకచకా జరిగిపోయాయి. ఇలా అధికారంలోకి వచ్చిన తరువాత వైసిపి సర్కార్ అమరావతి పై విషం చిమ్మింది. మూడు రాజధానుల అంశాన్ని తెరపైకి తెచ్చింది. అప్పటినుంచి అమరావతి ఉద్యమం ప్రారంభమైంది. పతాక స్థాయికి చేరుకుంది. ప్రభుత్వం నుంచి ఉక్కు పాదం ఎదురయ్యింది. అలాగని మూడు రాజధానుల అంశం సైతం పురుడుబోసుకోలేదు. ఇవన్నీ రాష్ట్ర ప్రజల్లో ఆగ్రహానికి కారణం అయ్యాయి. విశాఖపట్నం ప్రజలు కూడా ఆహ్వానించలేదు. అదే సమయంలో అమరావతికి వేదికగా నిలిచే గుంటూరు, కృష్ణాజిల్లాలో సైతం వైసీపీకి ప్రాతినిధ్యం దక్కలేదు. రెండింటికి చెడ్డ రేవడిగా మారింది వైసీపీ పరిస్థితి.ఈ ఎన్నికల్లో గెలిస్తే విశాఖ నుంచి ప్రమాణస్వీకారం చేస్తానని జగన్ ప్రకటించారు. జూన్ 9న ప్రమాణ స్వీకారానికి వైసీపీ నేతలు ఏర్పాట్లు కూడా ప్రారంభించారు.

అదే రోజున విశాఖలో ఉన్న హోటళ్లు, రెస్టారెంట్లు, రిసార్టు బుక్ అయ్యాయని పెద్ద ఎత్తున ప్రచారం చేశారు. తద్వారా విశాఖ రాజధాని అని ముందుగానే సంకేతాలు పంపించారు. కానీ వారు అనుకున్నది ఒకటి.. అయ్యింది ఒకటి అన్న పరిస్థితి తయారయ్యింది. కనీసం ప్రజలు ఆహ్వానించలేదు. వైసీపీని ఆదరించలేదు. దారుణంగా తిరస్కరించారు.

దీనిపై మాట్లాడిన మంత్రి గుడివాడ అమర్నాథ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఎన్నికలు రాజధానికి రెఫరండంగా తీసుకున్నట్లు చెప్పారు. ప్రజలు విశాఖ రాజధానిని ఆహ్వానించలేదని చెప్పుకొచ్చారు. ఓటమి పై పోస్టుమార్టం చేస్తామని.. ఎక్కడలోపం జరిగిందో తెలుసుకుంటామని ప్రకటించారు.మొత్తానికైతే రాజధానుల విషయంలో తప్పు జరిగిందని వైసీపీ నేతలు ఒప్పుకోవడం విశేషం.

# మంత్రివర్గ రేసులో వీరేనా

**విజయవాడ :** ఏపీలో కూటమి విజయం సాధించటంతో ఎవరు మంత్రులు కాబోతున్నారనేది ఆసక్తికరంగా మారింది. కూటమిలో మూడు పార్టీలు భాగం కావటంతో? ఎవరిని అదృష్టం వరించబోతుందనే దానిపై అనేక ఊహాగానాలు వినిపిస్తున్నాయి. సీనియారిటీ, కూటమిలోని పక్షాలకు ప్రయారిటీతో పాటు సామాజిక సమీకరణాలను పరిగణనలోకి తీసుకుని మంత్రివర్గ కూర్పు ఉండబోతుందని ఆయా పార్టీల నేతలు చెబుతున్నారు.ఏపీలో మొత్తం 175 అసెంబ్లీ సీట్లు ఉన్నాయి. ఇందులో ఎన్డీఏ కూటమి 164 సీట్లలో విజయం సాధించింది. తెలుగుదేశం పార్టీ మొత్తం 144 స్థానాల్లో పోటీ చేయగా 135 స్థానాల్లో నెగ్గింది. అతిపెద్ద భాగస్వామ్యపక్షంగా టీడీపీ ఉంది. ఇక జనసేన 21కి 21 స్థానాల్లో జెండా ఎగరవేసింది. భారతీయ జనతా పార్టీ మొత్తం 10 చోట్ల పోటీ చేయగా.. 8 సీట్లలో గెలుపొందింది.ఇక పార్లమెంట్ స్థానాల విషయానికొస్తే మొత్తం 25 స్థానాలకుగాను టీడీపీ 16 ఎంపీ స్థానాలను కైవసం చేసుకుంది.కూటమిలో ఉన్న జనసేన 2, బీజేపీ 3 పార్లమెంట్ స్థానాలను గెలుచుకుంది. రాష్ట్రం నుంచి మెజార్టీ గెలుచుకున్న టీడీపీ?. అటు కేంద్రంలోని ఎన్డీయే కూటమిలో రెండో అతిపెద్ద పార్టీ అవతరించింది. దీంతో కేంద్రంలోనూ తెలుగుదేశం పార్టీకి కీలక మంత్రిత్వ శాఖలు దక్కే అవకాశం ఉంది.మంత్రులుగా ఎవరికి అవకాశం - రేసులో ఉన్నది ఎవరు??చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ఏపీలో అధికార పీఠాన్ని అధిష్టించింది. జూన్ 12వ తేదీన ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణస్వీకారం చేసే అవకాశం ఉంది. చంద్రబాబు కేబినెట్ లో మొత్తం 25 మందికి అవకాశం ఉంది. అయితే ఆ రోజు ఎంత మంది మంత్రులుగా ప్రమాణం చేస్తారనే దానిపై క్లారిటీ రావాల్సి ఉంది. పూర్తిస్థాయి మంత్రివర్గాన్ని ఏర్పాటు చేస్తారా లేక కొంతమందితో కూడిన కేబినెట్ కొలువుదీరుతుందా అనేది తెలియాల్సి ఉంది.

**ఉమ్మడి జిల్లాల వారీగా పరిశీలిస్తే?**

ప్రకాశం జిల్లా - వీరాంజనేయస్వామి, గొట్టిపాటి రవికుమార్, సాంబశివరావుతో పాటు మరో ఎమ్మెల్యే రేసులో ఉండే అవకాశం ఉంది.నెల్లూరు జిల్లా - మాజీ మంత్రి నారాయణ, ఆనం రాం నారాయణరెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డితో పాటు కోటంరెడ్డి పేరు కూడా పరిశీలించే అవకాశం ఉంటుంది.చిత్తూరు జిల్లా - అమరనాథ్‌రెడ్డి, నల్లారి కిషోర్‌కుమార్ రెడ్డితో పాటు మరో ఎమ్మెల్యే పేరు కూడా పరిశీలించవచ్చు.కృష్ణా జిల్లా - ఈసారి ఇక్కడ కూటమి క్లీన్ స్వీప్ చేసింది. దీంతో ఈ జిల్లాకు మంత్రివర్గంలో ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వొచ్చు. బోండా ఉమామహేశ్వరరావు, కొల్లు రవీంద్ర, కొలుసు పార్థసారథి ఉన్నారు.గుంటూరు జిల్లా - సీనియర్ నేత కన్నా లక్ష్మీనారాయణ, నక్కా ఆనందబాబు,ధూళిపాళ్ల నరేంద్ర,, శ్రావణ్ కుమార్ ఉన్నారు.అనంతపురం జిల్లా - సీనియర్ నేతలైన పయ్యావుల కేశవ్, కాలువ శ్రీనివాసులు, పరిటాల సునీత రేసులో ఉన్నారు. వీరిలో ఇద్దరికి అవకాశం రావొచ్చు. కర్నూలు జిల్లా -కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డితో పాటు మరో పేరును పరిశీలించే అవకాశం ఉంది.కడప జిల్లా - పుట్టా సుధాకర్ యాదవ్, భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డితో పాటు మరో ఎమ్మెల్యే పేరును పరిశీలిస్తారని సమాచారం.తూర్పు గోదావరి - సీనియర్ నేత అయిన యనమల రామకృష్ణుడు, చినరాజప్పతో పాటు జ్యోతుల నెహ్రూ పేరు పరిశీలించనున్నారు. ఇక 7వ సారి ఎమ్మెల్యేగా గెలిచిన గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. పశ్చిమ గోదావరి - బీసీ సామాజికవర్గానికి చెందిన పితానితో పాటు నిమ్మల రామానాయుడు పేరు పరిశీలించే అవకాశం ఉంది. శ్రీకాకుళం - అచ్చెన్నాయుడుకు దాదాపుగా ఛాన్స్ ఉంటుంది. ఇక కూన రవికుమార్ పేరు పరిశీలనలో ఉంది. విజయనగరం - కళా వెంకటరావుతో పాటు మరో ఇద్దరి పేర్లు వినిపిస్తున్నాయి.విశాఖ - అయ్యన్నపాత్రుడు, పల్లా శ్రీనివాసరావు, గంటా శ్రీనివాసరావు కేబినెట్ రేసులో ఉంటారు. పల్లా ఈసారి అత్యధిక మెజార్టీతో గెలిచారు.

మంత్రివర్గం కూర్పులో జనసేన నుంచి పలువురికి అవకాశం దక్కే అవకాశం స్పష్టంగా ఉంది. అయితే పవన్ కల్యాణ్ కు డిప్యూటీ సీఎం ఇస్తారనే ప్రచారం జరుగుతున్నప్పటికీ దీనిపై జనసేన

# కొందరు ఓట్లేస్తున్నారు... కొందరు తిడుతున్నారు

**- మరికొందరు కొడుతున్నారన్న సంజయ్ రౌత్**

**- కంగనాపై మహిళా కానిస్టేబుల్ చేయిచేసుకోవడంపై వ్యాఖ్య**

ముంబయి,జూన్7(ఆర్ఎన్ఎ): బాలీవుడ్ నటి, భాజపా ఎంపీ కంగనా రనౌత్ ను గురువారం చండీగఢ్ విమానాశ్రయంలో మహిళా సీఐఎస్ఎఫ్ కానిస్టేబుల్ చెంపదెబ్బ కొట్టడంపై శివసేన(యూబీటీ) ఎంపీ సంజయ్ రౌత్ శుక్రవారం స్పందించారు. కొందరు ఓట్లు వేస్తే మరికొందరు తిడుతున్నారు, ఇంకొందరు కొడుతున్నారు. అసలేం జరిగిందో తెలియదు. రైతులు చేసిన ఆందోళనలో మా అమ్మ కూడా ఉందని కానిస్టేబుల్ చెప్పింది నిజమే అయ్యిండొచ్చు. కన్న తల్లిని ఏమైనా అంటే ఎవరికైనా కోపం వస్తుంది కదా. ప్రధానమంత్రి మోదీ చట్టబద్ధమైన పాలన ఉండాలని చెబుతుంటారు. అలా ఉన్నప్పుడు దానిని చేతుల్లోకి తీసుకోవద్దు ... దేశవ్యాప్తంగా ఆందోళనలు చేసిన రైతులంతా భారత మాత పిల్లలే. ఎవరైనా వారిని అవమానిస్తున్నారంటే అది ఆలోచించాల్సిన విషయమే. కంగనాపై దాడికి సానుభూతి తెలుపుతున్నాను. ఆమె ఇప్పుడు గౌరవనీయమైన ఎంపీ పదవిలో ఉన్నారు. ఎంపీపై దాడి చేయడం ఎలాగైతే సరైనది కాదో, అలాగే రైతులకు మర్యాద ఇవ్వకపోవడం సరైనది కాదు‘ అని సంజయ్ రౌత్ మీడియాతో అన్నారు.గురువారం విమానాశ్రయంలో భద్రతా తనిఖీ చేసుకొని ముందుకువెళుతున్న కంగనను అక్కడ విధులు నిర్వహిస్తున్న సీఐఎస్ఎఫ్ మహిళా కానిస్టేబుల్ కుల్విందర్ కౌర్ చెంపదెబ్బ కొట్టారు. గతంలో కేంద్రం చేసిన వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా వెల్లువెత్తిన నిరసనలను ఉద్దేశించి కంగన చేసిన వ్యాఖ్యలు అప్పట్లో విమర్శలకు దారితీశాయి.

వారు రూ.100 కోసం అక్కడ కూర్చున్నారని, నిజమైన నిరసనకారులు కారని ఆమె వ్యాఖ్యలు చేశారు. ఆ మాటలు తననెంతో బాధించాయని కానిస్టేబుల్ చెప్పారు. ఆ ఆందోళనలో తన తల్లి కూడా పాల్గొందని, వారు న్యాయం కోసం పోరాడుతుంటే కంగన ఇలాంటి వ్యాఖ్యలు చేయడం తనకు కోపం తెప్పించిందని ఆమె పేర్కొన్నారు. అనంతరం కంగనపై దాడి చేసినందుకు అధికారులు ఆమెను విధుల నుంచి సస్పెండ్ చేశారు.

# చిత్తూరులో ఎవరికి ఛాన్స్

**తిరుపతి :** ఉమ్మడి చిత్తూరు జిల్లాలో తెలుగుదేశం పార్టీ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అత్యధికంగా 12 అసెంబ్లీ సీట్లు సాధించింది. పుంగనూరు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, తంబళ్లపల్లె పెద్దిరెడ్డి ద్వారకానాథ రెడ్డి మినహా అన్ని సీట్లు కూటమి పాగా వేసింది. ప్రస్తుతం ప్రభుత్వం ఏర్పాటు చేసే క్రమంలో జిల్లాకు సంబంధించి ఎవరికి మంత్రి పదవి అనే దానిపై విస్తృతంగా చర్చ నడుస్తోంది.జిల్లాకు సంబంధించి పలమనేరు ఎమ్మెల్యే గా గెలుపొందిన అమర్నాథ్ రెడ్డి కి మంత్రి పదవి వారించే అవకాశం ఉందని విశ్లేషకులు అంటున్నారు. తొలుత టీడీపీ నుంచి వైసీపీ పార్టీలో కి వెళ్లారు. రాష్ట్ర విభజన తర్వాత 2014 జరిగిన ఎన్నికల్లో వైసీపీ నుంచి గెలుపొంది టీటీడీ పార్టీలో చేరారు. అప్పట్లో ఆయనకు మంత్రి పదవి చంద్రబాబు నాయుడు ఇచ్చారు. తరువాత 2019లో టీడీపీ తరపున పోటీ చేసి ఓటమిపాలయ్యారు. 2014లో పార్టీలో చేరిన నాటి నుండి పార్టీని జిల్లా వ్యాప్తంగా తన బుజాల పై వేసుకుని నడిపించారు. చంద్రబాబు, లోకేష్ పాదయాత్ర సహా టీడీపీ ని 10 సంవత్సరాలు పాటు అనేక కష్టాలు ఇబ్బందుల్లో నడిపించారు. గతంలో చేసిన అనుభవాల దృష్ట్యా ఆయనకు మంత్రి పదవి వచ్చే అవకాశం ఉంది.జిల్లాకు సంబంధించి కుటుంబ పరంగా మరో కీలక నాయకుడు పీలేరు ఎమ్మెల్యేగా గెలిచిన నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి. ఆయన విజయాన్ని రెండు సార్లు పరీక్షించుకుని మూడో సైరి కూటమిలో భాగంగా టీడీపీ సీటు వరించింది. గతంలో కుటుంబం లోని తండ్రి, సోదరుడు చేసిన అభివృద్ధి కి మరింత తోడ్పాటు అందించాలంటే మంత్రి పదవి అనడంలో అతిశయోక్తి లేదంటున్నారు కానీ రాజకీయ సమీకరణాలు కలసి వచ్చే అవకాశాలు కనిపించడం లేదు. కుటుంబ వారసత్వానికి చెందిన మరో నాయకుడు శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి. ఆయన తాత, తండ్రి పార్టీలో విశేష కృషి చేశారు. తండ్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి టీడీపీ పార్టీలో పుట్టి.. అక్కడే చివరి శ్వాస విడిచారు. ఆయన మంత్రి గా అనేక సార్లు అభివృద్ధి పదంలో దూసుకెళ్లేలా చేసారు.

ఆయన బాటలో సుధీర్ రెడ్డి కి అవకాశం ఉందని అంటున్నారు. అయితే మొదటి సారి ఎమ్మెల్యేగా గెలవడం ఆయనకు మైనస్ అయ్యే అవకాశం ఉంది. ఇక నగరి నియోజకవర్గంలో మంత్రి రోజా పై అఖండ విజయం సాధించిన మరో నాయకులు గాలి భాను ప్రకాష్. అవినీతి మచ్చ లోని ఆయన తండ్రి గాలి ముద్దుకృష్ణమ నాయుడు అనేక సార్లు ఎమ్మెల్యేగా వివిధ శాఖల మంత్రిగా టీడీపీ పార్టీ కోసం ప్రారంభం నుంచి అలుపెరుగని పోరాటం చేసారు.

ఆయన అడుగుజాడల్లో టీడీపీ పార్టీ లో గెలుపొందిన గాలి భాను ప్రకాష్ కు మంత్రి పదవి పేరు పరిశీలనలో ఉండే అవకాశం ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా కులాల ప్రాతిపదికన మంత్రి పదవులు కేటాయింపు చేస్తే ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఇద్దరికి మంత్రి పదవులు వస్తాయని అంటున్నారు. మైనారిటీ నుంచి తక్కువ మంది కావడంతో సీనియర్ నాయకులు అయిన షాజహాన్ బాషాకు వచ్చే అవకాశం ఉంది. ఇక జనసేన తరపున తిరుపతి ఎమ్మెల్యే గా ఆరణి శ్రీనివాసులు గెలుపొందారు. రాయలసీమ లోనే ఏకైక బలిజ కులానికి చెందిన ఎమ్మెల్యే కావడంతో కులాల ప్రాతిపదికన మంత్రి పదవి వారించే అవకాశం ఉందని ప్రచారం సాగుతుంది. అందుకు సంబంధించి ఆయన కూడా గెలుపొందిన రెండో రోజు రాష్ట్ర నాయకులను కలవడం ప్రచారానికి మరింత బలం చేకూరుతుంది.టీడీపీ అధినేత సొంత గ్రామం చంద్రగిరి నియోజకవర్గంలోని నారావారిపల్లె. అనేక సంవత్సరాల తరువాత టీడీపీకి చంద్రగిరిలో పూర్వం వైభవం సంతరించుకుంది.

ఎంతో మంది నాయకులు టీడీపీ తరపున పోటీ చేసి ఓడిపాలయ్యారు. 2019లో టీడీపీ తరపున పోటీ చేసి పులివర్తి నాని ఓటమి చెందిన తరువాత నియోజకవర్గంలో ఉంటూ అంతా తానై నడిపించారు. నియోజకవర్గంలో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ని ఎదిరించి.. పోరాడి విజయం సాధించారు. చంద్రగిరి కోట పై ఇంత కాలానికి విజయం సాధించి పసుపు జెండా ఎగురవేసిన ఆయనకు కూడా మంత్రి పదవి వచ్చే అవకాశం ఉందని అంటున్నారు.ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఎవరికి ఇంత మంత్రి పదవి అనే విషయం పై మాత్రం అధినేత నిర్ణయం మేరకు ఉన్న ఎవరి ప్రయత్నాలు వారు చేస్తున్నారు.

# పార్టీలు మారినా ఫేట్ మారలేదు

భావించిన ఈ నేతలకు నిరాశే ఎదురైంది. చేవెళ్లలో బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి చేతిలో రంజిత్ రెడ్డి ఓటమి చెందారు.మల్కాజిగిరి నుంచి పోటీ చేసిన సునీతా రెడ్డి ఈటల రాజేందర్ చేతిలో 3,91,475 ఓట్ల తేడాతో గెలుపొందారు. సికింద్రాబాద్‌లో గట్టి పోటీ ఇచ్చినప్పటికీ కిషన్ రెడ్డి చేతితో 49,944 ఓట్ల తేడాతో దానం నాగేందర్ కు ఓటమి తప్పలేదు. అయితే పార్టీ మారిన వారిలో వరంగల్ లో కడియం కావ్య ఒక్కరే విజయం సాధించారు. బీజేపీ అభ్యర్థి ఆరూరి రమేష్ పై 2,20,339 ఓట్ల మెజారిటీతో కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య విజయం సాధించారు. ఇక్కడ ప్రత్యర్థి అంత స్ట్రాంగ్ కాకపోవడంతో కావ్య గెలుపొందారని వినిపిస్తోంది. అధికారం కోసం రాత్రికి రాత్రి పార్టీలు మారినా, ఎన్నికల్లో ఓటు వేయకుండా వారిని ప్రజలు ఓడించి ఇంటికి పంపినట్లు అయింది.

# రాజ్యాంగమే సుప్రీం

తదుపరి అయిదు సంవత్సరాల వ్యవధిలో దేశాన్ని అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేస్తానని, ఆర్థికంగా ప్రపంచంలోనే శక్తిమంతంగా మలచడానికి అవిశ్రాంతంగా కృషి చేస్తానని అన్నారు. తనకు ఈ జన్మ లభించింది.. భరతమాత కోసమేనని మోదీ ఉద్వేగంగా చెప్పారు. తన జీవితాన్ని వన్ లైఫ్ వన్ మిషన్‌గా అభివర్ణించారు. 140 కోట్ల మంది భారతీయులు కన్న కలలను సాకారం చేయడానికే ఈ జీవితంఉందని పేర్కొన్నారు. దీనికి 10 సంవత్సరాల కిందటే పునాది పడిందని అన్నారు.ప్రతిపక్షాల ఉమ్మడి కూటమి ఇండియాపైనా మోదీ నిప్పులు చెరిగారు. అబద్ధాలు చెప్పడంలో ఇండియా కూటమి నాయకులు పీహెచ్‌డీ పూర్తి చేశారని ఎద్దేవా చేశారు. వీటికి దూరంగా ఉండాలని సూచించారు. బ్రేకింగ్ న్యూస్‌లతో దేశం నడవబోదని మోదీ వ్యాఖ్యానించారు. మోదీ కేబినెట్‌లో విచ్చలవిడిగా అవినీతి పెరిగిందంటూ ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేస్తోన్నాయని, వాటిల్లో చిక్కుకోవద్దని కోరారు. తమ ప్రభుత్వ పరిపాలన తీరును చూసిన తరువాతే దక్షిణాది రాష్ట్రాలు కూడా బీజేపీ/ఎన్డీఏను ఆదరించాయని వ్యాఖ్యానించారు మోదీ. కర్ణాటక, తెలంగాణల్లో అంచనాలకు మించిన సీట్లను సాధించామని అన్నారు. కేరళలో కూడా ఖాతా తెరవగలిగామని పేర్కొన్నారు. ఈ అయిదేళ్లల్లో ఇండియా కూటమికి ఎక్కడా చోటు లభించబోదని ధీమా వ్యక్తం చేశారు.

# సంయమనం పాటించండి

విషయంలో పోలీసులు గట్టిచర్యలు తీసుకోవాలని కోరారు.మరోవైపు శుక్రవారం గన్నవరం, విజయవాడ, గుడివాడలో ఉద్రిక్తతలు తలెత్తాయి. గుడివాడలో మాజీ ఎమ్మెల్యే కొడాలి నాని ఇంటిపై టీడీపీ శ్రేణులు కోడిగుడ్లు విసిరారు. ఆయన ఇంటి ముందు నినాదాలు చేశారు. అయితే పోలీసుల జోక్యంతో పరిస్థితి సద్దుమణిగింది. అటు గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ ఇంటిపైనా కొంతమంది దాడికి యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు.వంశీ నివాసముండే అపార్ట్‌మెంట్ వద్దకు భారీగా చేరుకున్న టీడీపీ కార్యకర్తలు విధ్వంసం సృష్టించారు. గేటు పగులగొట్టి లోనికి వెళ్లేందుకు ప్రయత్నించారు. సెల్లార్‌లో ఉన్న కార్లపై రాళ్లు రువ్వారు. ఈ ఘటనతో అక్కడికి భారీగా చేరుకున్న పోలీసులు వారిని అడ్డుకున్నారు. విజయవాడలోని దేవినేని అవినాష్ ఇంటిపై దాడిచేస్తారనే అనుమానంతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

# రాష్ట్రంలో రాజ్యాంగ వ్యవస్థలు కుప్పకూలాయి

దాడులతో ఆటవిక పరిస్థితులు తలెత్తాయి. యంత్రాంగం మొత్తం నిర్వీర్యమైపోయింది. వైసీపీ నాయకులు, కార్యకర్తలపైనా ఉన్మాదంతో దాడులు చేస్తున్నారు. పార్టీ నుంచి పోటీ చేసిన అభ్యర్థులకు రక్షణే లేకుండా పోయింది. ఉన్నత చదువులకు కేంద్రలైన యూనివర్సిటీల్లో ఆచార్యులపైనా దౌర్జన్యాలకు దిగి వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. గడిచిన ఐదేళ్లలో పాలనా సంస్కరణలు, పేదలను ఆదుకునే కార్యక్రమాలతో దేశంలో రాష్ట్రానికి వచ్చిన పేరు ప్రఖ్యాలన్నింటినీ దెబ్బతీసి కేవలం మూడు రోజుల్లోనే హింసాయుతంగా మార్చారు. ప్రజాస్వామ్యానికి, పౌరస్వేచ్ఛకు తీవ్ర భంగం వాటిల్లుతోంది. గౌరవ గవర్నర్‌గారు జోక్యం చేసుకోవాలని మరోసారి విజ్ఞప్తి చేస్తున్నాను. హింసాయుత ఘటనల్లో బాధితులైన పార్టీ కార్యకర్తలకు, నా అన్నదమ్ములకు, నా అక్కచెల్లెమ్మలకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తోడుగా నిలుస్తుందని భరోసా ఇస్తున్నాను' అని ట్విట్టర్‌లో జగన్ పేర్కొన్నారు.

# ఢిల్లీకి సీఎం రేవంత్ రెడ్డి

మంత్రివర్గాన్ని రేవంత్‌రెడ్డి విస్తరించలేదు. తాజాగా లోక్‌సభ ఎన్నికలు ముగియడంతో ఈ అంశంపై చర్చించే అవకాశం ఉంది. నామినేటెడ్ పోస్టుల భర్తీతోపాటు పీసీసీ నూతన అధ్యక్షుడి ఎంపిక తదితర విషయాలపై చర్చిస్తారని సమాచారం. సీడబ్ల్యూసీ సమావేశంలో తెలంగాణ వ్యవహారాల ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్షీ కూడా పాల్గొననున్నారు. తెలంగాణ కాంగ్రెస్ నేతలు వంశీ చంద్‌రెడ్డి, దామోదర్ రాజనర్సింహ తదితర నేతలు కూడా హాజరుకానున్నారు. మంత్రివర్గాన్ని విస్తరిస్తే తనకు అత్యంత ఆప్తులైన కొందరికి అవకాశాన్ని కల్పించాలని రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. గడిచిన ఎన్నికల్లో కొందరికీ సీట్లు ఇవ్వలేని పరిస్థితి ఏర్పడింది. అటువంటి వారికి ఎమ్మెల్సీలుగా అవకాశం ఇచ్చి మంత్రివర్గంలోకి తీసుకుంటానని గతంలో రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ హామీ మేరకు ఇద్దరు, ముగ్గురు నేతలను మంత్రివర్గంలోకి తీసుకునే అవకాశముందని చెబుతున్నారు. అందుకు అనుగుణంగా పార్టీ అగ్రనాయకత్వం నుంచి గ్రీన్ సిగ్నల్ పొందితే తదుపరి ప్రక్రియను పూర్తి చేసేందుకు రేవంత్ రెడ్డి సన్నాహాలు చేసుకుంటున్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో తీన్మార్ మల్లన్న విజయం

అభ్యర్థి అశోక్ కుమార్ ప్రాధాన్యత ఓట్లు తక్కువగా రావడంతో ఎలిమినేషన్‌కి గురయ్యారు.శుక్రవారం రాత్రి వరకు సాగిన కౌంటింగ్లో కాంగ్రెస్ అభ్యర్థి మల్లన్న విజయం సాధించారు. తీన్మార్ మల్లన్న విజయం సాధించడంతో కాంగ్రెస్ నేతలు సంబురాలు చేసుకుంటున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డి ఓటమిని అంగీకరించారు. అయితే, సాంకేతికంగా ఓడినా, నైతికంగా బీఆర్ఎస్ పార్టీ గెలిచినట్లు వ్యాఖ్యానించారు. కాగా, అంతకుముందు గురువారం తొలి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు ముగిసింది. కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు 1,22,813 తొలి ప్రాధాన్యత ఓట్లు రాగా, బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్‌రెడ్డికి 1,04,248 తొలి ప్రాధాన్యత ఓట్లు వచ్చాయి. బీజేపీ అభ్యర్థి ప్రేమేందర్‌రెడ్డికి 43,313, స్వతంత్ర అభ్యర్థి అశోక్‌కుమార్‌కు 29,697 తొలి ప్రాధాన్యత ఓట్లు వచ్చాయి. ఈ నేపథ్యంలో తొలి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులో తీన్మార్ మల్లన్నకు 18,565 ఓట్ల ఆధిక్యం వచ్చింది. ఎమ్మెల్సీ ఉపఎన్నికలో అభ్యర్థి గెలుపునకు 1,55,095 ఓట్లు కావాలి. ఎమ్మెల్సీ ఉపఎన్నికలో మొత్తంగా 3,10,189 ఓట్లు పోల్‌కాగా, 25,824 ఇన్‌వ్యాలిడ్ ఓట్లు నమోదయ్యాయి.

# రాష్ట్రపతిని కలిసిన మోదీ

ఎంపికైన మొత్తం ఎంపీల జాబితాను రాష్ట్రపతికి మోదీ అందించారు. ఈ క్రమంలో కేంద్రంలో మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని మోదీని రాష్ట్రపతి ఆహ్వానించారు. మోదీకి రాష్ట్రపతి శుభాకాంక్షలు తెలిపారు. ఆయనకు ఓ జ్ఞాపికను బహూకరించారు. దేశానికి మరింత సేవ చేయాలని ప్రజలు మమ్మల్ని ఆశీర్వదించారని దేశ ప్రజల ఆశయాలకు అనుగుణంగా ముందుకెళ్తామని మోదీ అన్నారు.

రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్డీయే ప్రభుత్వానికి మద్దతిచ్చే ఎంపీల జాబితాను రాష్ట్రపతికి అందించామని ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలని కోరినట్లు చెప్పారు. ఈ నెల 9న (ఆదివారం) ప్రమాణ స్వీకార్ చేయనున్నట్లు రాష్ట్రపతికి తెలియజేశామని వెల్లడించారు.

# పేకాట స్థావరంపై పోలీసుల దాడి..

**- తప్పించుకునే ప్రయత్నంలో మూడవ అంతస్థునుంచి దూకిన వ్యక్తి**

**- తీవ్రగాయాలతో ఆసుపత్రిలో మృతి**

**సికింద్రాబాద్** పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి చేయగా తప్పించుకునే క్రమంలో ఓ వ్యక్తి మూడవ అంతస్థుపై నుంచి దూకడంతో మృతి చెందిన ఘటన లాలాగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే... లాలాపేటలోని శాంతినగర్ కు చెందిన వినయ్ కుమార్(35) ప్రైవేటు ఉద్యోగి. గురువారం రాత్రి లక్ష్మీనగర్ ప్రాంతంలోని ఓ భవనంపై కొందరు వ్యక్తులు గుట్టు చప్పుడు కాకుండా పేకాట అడుతున్నారు. అయితే, వినయ్ కుమార్ అనే వ్యక్తి కూడా రాత్రి 10 గంటల సమయంలో అక్కడికి వెళ్లాడు. ఈ క్రమంలో పేకాట ఆడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం అందుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి చేశారు. పోలీసులను గమనించిన కొందరు జూదరులు వెంటనే అక్కడి నుంచి పరారయ్యారు. వినయ్ కుమార్ కూడా తప్పించుకునే ప్రయత్నం లో మూడవ అంతస్తు పైనుంచి కిందకు దూకాడు. దీంతో తీవ్ర గాయాలైన వినయ్ ను స్థానికులు అంబులెన్స్ ద్వారా సికింద్రాబాద్ లోని యశోదా ఆస్పత్రికి తరలించగా...చికిత్స పొందుతూ మృతి చెందాడు. లాలాగూడ పోలీసులు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# టీచర్లకు గుడ్ న్యూస్

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ప్రభుత్వ ఉపాధ్యాయులకు తెలంగాణ ప్రభుత్వం ఎట్టకేలకు శుభవార్త చెప్పింది. ప్రభుత్వ ఉపాధ్యాయుల బదిలీ, పదోన్నతుల షెడ్యూల్‌ను శుక్రవారం సాయంత్రం ప్రభుత్వం విడుదల చేసింది. ఈ నెల 8 నుంచి ఉపాధ్యాయుల బదిలీ, పదోన్నతుల ప్రక్రియ ప్రారంభం కానుంది. మల్టీ జోన్ 1లో శనివారం నుంచి ఈ నెల 22వ తేదీ వరకు, మల్టీ జోన్ 2లో 8వ తేదీ శనివారం నుంచి ఈ నెల 30 వరకు బదిలీలు, పదోన్నతులు చేపట్టనున్నారు.

### ఎక్కడ ఆగిందో అక్కడి నుంచే ప్రారంభం

కోర్టు కేసులతో గతంలో ఎక్కడ ప్రక్రియ ఆగిపోయిందో అక్కడి నుంచి బదిలీల ప్రక్రియ ప్రారంభం కానుంది. అలాగే టెట్‌తో సంబంధం లేకుండానే ఉపాధ్యాయుల పదోన్నతుల ప్రక్రియ జరగనుంది. పదవీ విరమణ 3 ఏళ్ల లోపు ఉన్న వారికి తప్పనిసరి బదిలీ నుంచి మినహాయింపునిచ్చింది. పండిట్, పీఈటీ అప్‌గ్రేడేషన్, మల్టీజోన్ 2లో హెచ్‌ఎం ప్రమోషన్, మల్టీ జోన్ 1లో స్కూల్ అసిస్టెంట్ ప్రమోషన్‌తో షెడ్యూల్ ప్రారంభం కానుంది.

### అసలైన శుభవార్త అదే

చాలా కాలంగా పదోన్నతులు, బదిలీల కోసం ఎదురు చూస్తున్న టీచర్లకు తెలంగాణ ప్రభుత్వం మరో శుభవార్త చెప్పింది. టెట్‌తో సంబంధం లేకుండానే ప్రమోషన్లు ఇవ్వనున్నట్లు ప్రకటించింది. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రమోషన్లకు టెట్ అర్హత తప్పనిసరి చేసింది. దానికి రేవంత్ సర్కార్ స్వస్తి చెప్పింది. మల్టీజోన్ 1లో ఈ నెల 8వ తేదీ నుంచి 22వ తేదీ వరకు బదిలీలు, పదోన్నతులు కల్పించనున్నారు. ఈ ప్రక్రియ అంతా 15 రోజులు కొనసాగనుంది. మల్టీజోన్ 2లో ఈ నెల 8వ తేదీ నుంచి 30 వ తేదీ వరకు ప్రక్రియ కొనసాగనుంది. 23 రోజుల్లో ఈ ప్రక్రియ అంతా పూర్తికానుంది.

### గత ఏడాదిలో జరగాల్సి ఉంది

ట్రాన్స్‌ఫర్లు, ప్రమోషన్ల ప్రక్రియ అంతా గత ఏడాది ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో జరగాల్సి ఉంది. అయితే ప్రమోషన్లకు టెట్‌లో ఉత్తీర్ణత తప్పనిసరని హైకోర్టు తీర్పు ఇవ్వడంతో బదిలీలు, ట్రాన్స్‌ఫర్ల ప్రక్రియ మొత్తం ఆగిపోయింది. అలాగే జీవో 317పై రంగారెడ్డి జిల్లాకు చెందిన టీచర్లు కోర్టును ఆశ్రయించారు. ఇతర జిల్లాల నుంచి టీచర్లు తమ జిల్లాలకు వస్తే తమ సీనియార్టీ దెబ్బతిని నష్టపోతున్నామని హైకోర్టుకు విన్నవించుకున్నారు. అయితే అప్పటికే మల్టీ జోన్-1 (వరంగల్) గెజిటెడ్ హెచ్‌ఎంలుగా ప్రమోషన్లు, బదిలీలు పూర్తయింది. 782 మందికి పదోన్నతి దక్కింది.

### నిలిచిపోయిన స్కూల్ అసిస్టెంట్ల పదోన్నతులు

అలాగే స్కూల్ అసిస్టెంట్ల ట్రాన్స్‌ఫర్లు పూర్తయ్యాయి. కానీ వారి ప్రమోషన్లు పూర్తి కాలేదు. వాళ్లందరిని పాత స్థానాల నుంచి రిలీవ్ చేయలేదు, వీటితో పాటుగా ఎస్‌జీటీల బదిలీలు కూడా ఆగిపోయాయి. మల్టీ జోన్-2(హైదరాబాద్)లో కేవలం ప్రభుత్వ స్కూళల్లో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ మాత్రమే పూర్తయింది. వీరిలో 147 మందికి పదోన్నతులు లభించాయి. అలాగే స్థానిక సంస్థల (జెడ్పీ ఉన్నత) పాఠశాలల జీహెచ్‌ఎంల బదిలీలు పూర్తయ్యాయి. మిగిలినవారివి మాత్రం నిలిచిపోయాయి.

### హైకోర్టు డివిజన్ బెంచ్ కీలక తీర్పు

గత మార్చిలో లాంగ్వేజ్ పండిట్ పోస్టుల అప్‌గ్రేడేషన్‌పై తెలంగాణ హైకోర్టు డివిజన్ బెంచ్ కీలక తీర్పు వెలువరించింది. స్కూల్ అసిస్టెంట్ లాంగ్వేజ్ పండిట్‌ల పోస్టులకు కేవలం లాంగ్వేజ్ పండిట్‌లు అర్హులని, ఎస్‌జీటీలు అర్హులు కారని కోర్టు తీర్పు చెప్పింది. హైకోర్టు తీర్పుతో 8,630 మంది లాంగ్వేజ్ పండిట్‌లకు, 1,819 మంది పీఈటీలకు మొత్తం 10,449 మందికి ఎస్‌ఏలుగా ప్రమోషన్లు దక్కాయి. పదోన్నతుల ప్రక్రియ ప్రారంభం అయితే మల్టీ జోన్-2లో 778 మందికి గెజిటెడ్ హెడ్ మాస్టర్లుగా ప్రమోషన్లు వస్తాయి. రాష్ట్ర వ్యాప్తంగా 6 వేల మంది ఎస్‌జీటీలు స్కూల్ అసిస్టెంట్లుగా ప్రమోషన్ పొందనున్నారు.

# భవిష్యత్ కార్యాచరణపై కేసీఆర్ ఫోకస్

భాగంగానే పార్టీ నాయకులతో కెసిఆర్ సమావేశమయ్యారు. గతంలో ఎన్నడూ లేని విధంగా లోక్ సభ ఎన్నికల్లో పార్టీ దారుణమైన పరాభవాన్ని మూటగట్టుకోవడాన్ని బీఆర్ఎస్ తీవ్రంగా పరిగణిస్తోంది. కెసిఆర్ పాల్గొన్న రోడ్ షోలు, బహిరంగ సభలకు భారీగా జనం తరలివచ్చారు. కానీ, ఆ స్థాయిలో ఓట్లు రాకపోవడానికి బీఆర్ఎస్ తీవ్రంగా పరిగణిస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన ఓట్లు లోక్ సభ ఎన్నికల్లో వచ్చి ఉంటే కనీసం ఐదు నుంచి ఆరు పార్లమెంటు స్థానాలు బీఆర్ఎస్ కు దక్కేవని, కానీ ఆ స్థాయిలో ఓట్లు రాకపోవడం పట్ల గులాబీ బాస్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. దీనికి గల కారణాలపైన పార్టీ విశ్లేషిస్తోంది.

### కష్ట కాలంలో ద్రోహం చేసిన వారిపై గుర్రు..

పార్టీ అధికారంలో ఉండగా పదవులు అనుభవించి, ఆర్థికంగా లబ్ధి పొందిన ఎంతో మంది నాయకులు అధికారాన్ని కోల్పోయిన తర్వాత పార్టీకి దూరంగా వెళ్లిపోయారు. కొందరు పార్టీలో ఉన్నప్పటికీ ద్రోహం చేశారని, కొందరు పార్టీ నుంచి గెలిచినప్పటికీ ఇతర పార్టీల్లో చేరిపోయారని, వీరు పట్ల కఠినంగా వ్యవహరించాలన్న నిర్ణయానికి కేసీఆర్ వచ్చినట్లు తెలుస్తోంది. పార్టీలోనే ఉంటూ కొందరు నష్టం చేశారని, వారి వల్లే పార్లమెంటు ఎన్నికల్లో ఘోరమైన పరాభవాన్ని మూటగట్టుకోవాల్సి వచ్చిందని పలువురు కెసిఆర్ కు తెలియజేశారు. అటువంటి వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని కెసిఆర్ కు పలువురు పార్టీ కీలక నాయకులు సూచించినట్లు చెబుతున్నారు. అదే సమయంలో భవిష్యత్తు కార్యాచరణపైన పార్టీ ముఖ్య నాయకులతో కెసిఆర్ లోతైన సమాలోచనలు జరుపుతున్నట్లు విశ్వసినీ వర్గాల సమాచారం.పార్టీ ఫిరాయింపుల చట్టానికి విరుద్ధంగా బీఆర్ఎస్ నుంచి గెలిచిన ఎమ్మెల్యేలను కాంగ్రెస్ పార్టీ చేర్చుకోవడాన్ని తీవ్రంగా పరిగణించి ఇప్పటికే పలు వేదికల మీద పోరాటం చేస్తున్న విషయం తెలిసిందే. పార్టీ మారిన ఎమ్మెల్యేలు దానం నాగేంద్ర, కడియం శ్రీహరిపై అనర్హత వేటు వేసే విషయంలోనూ బీఆర్ఎస్ పార్టీ రాజీలేని పోరాటం చేయడంలో అలసత్వం చేయకూడదని, ఆ దిశగా కార్యాచరణ రూపొందించాలని పలువురు పార్టీ ముఖ్య నాయకులు కేసీఆర్ కు సూచించినట్లు తెలుస్తోంది. పార్టీ అధినేత కేసిఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు సహా మాజీ మంత్రులు, ముఖ్య నేతలు భవిష్యత్ కార్యాచరణపై మంతనాలు జరుపుతున్నట్లు సమాచారం. పార్లమెంటు ఫలితాలు నేపథ్యంలో రాజకీయంగా అనుసరించాల్సిన వైఖరిపైన బీఆర్ఎస్ అధినేత కేసిఆర్ దృష్టి సారించారు. పార్టీ ఆవిర్భావం నుంచి గెలుపోటములు అనేకం చూసామని, వీటిని బేరీజు వేసుకుని ముందుకు సాగడమే తప్ప కుంగిపోకూడదని కేసీఆర్ ముఖ్య నేతలకు సూచించినట్లు తెలుస్తోంది.

# సీఎం కాకముందే యాక్షన్‌లోకి చంద్రబాబు

ఇప్పటివరకూ సీఎస్‌గా ఉన్న జవహర్ రెడ్డి సెలవుపై వెళ్లడంతో గవర్నర్ ఆ బాధ్యతలను నీరబ్ కుమార్‌కు అప్పగించారు.

### - 20 రోజులే..

ఏపీలో కూటమి అధికారంలోకి రాగానే.. కీలక అధికారుల మార్పుల ప్రక్రియ కూడా ప్రారంభమైంది. 1987 బ్యాచ్‌కు ఏపీ కేడర్‌కే చెందిన నీరబ్‌కుమార్ ఇప్పుడు అటవీ, పర్యావరణశాఖ ప్రత్యేక కార్యదర్శిగా విధులు చేపడుతున్నారు.

ఈయన ఈ నెలలోనే రిటైర్‌మెంట్ తీసుకోనున్నారు. 20 రోజుల కోసమే నీరబ్‌కుమార్‌ను సీఎస్‌గా నియమిస్తున్నారు. ఆ తర్వాత విజయానంద్ కానీ లేదా వేరే వ్యక్తిని నియమించే ఛాన్స్ ఉంది. కాగా, ఇప్పటివరకూ సీఎస్‌గా ఉన్న జవహర్ రెడ్డిపై టీడీపీ నేతలు తీవ్ర అసంతృప్తితో ఉన్న విషయం తెలిసిందే. ఆయన వైసీపీకి అనుకూలంగా వ్యవహరిస్తూ ప్రతిపక్షాలను ఇబ్బంది పెడుతున్నారని.. ఎన్నికల సమయంలో టీడీపీ నేతలు ఈసీకి ఫిర్యాదు చేశారు. ఆయన్ను ఆ పదవి నుంచి తప్పించాలని కోరారు. ఈ క్రమంలో తాజాగా కొత్త ప్రభుత్వ ఏర్పాటు కానుండడంతో జవహర్ రెడ్డే సెలవుపై వెళ్లిపోయారు. ఆయన్ను బదిలీ చేసిన గవర్నర్ కొత్తగా సీఎస్‌గా నీరబ్ కుమార్‌ను నియమించారు.

### ముగ్గురు ఐఏఎస్‌ల బదిలీ

సీఎస్‌గా బాధ్యతలు చేపట్టిన నీరబ్ కుమార్ తొలి రోజే కీలక ఆదేశాలు జారీ చేశారు. సీఎంవోలో విధులు నిర్వహిస్తోన్న ముగ్గురు ఐఏఎస్ లను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. పూనం మాలకొండయ్య, రేవు ముత్యాలరాజు, నారాయణ భరత్ గుప్తాలను జీఏడీలో రిపోర్ట్ చేయాలని ఆదేశించారు. వైసీపీ అధినేత జగన్ హయాంలో వీరు కీలకంగా వ్యవహరించారు. జగన్ పేషీ స్పెషల్ చీఫ్ సెక్రటరీగా పూనం మాలకొండయ్య, సెక్రటరీగా రేవు ముత్యాలరాజు, అడిషనల్ సెక్రటరీగా భరత్ గుప్తాలు వ్యవహరించారు

. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే గత ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించిన వారిని పక్కనపెడుతున్నారు. జూన్ 12న సీఎంగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం జరగక ముందే సీఎంఓలో కీలక అధికారులను మారుస్తారని తెలుస్తోంది. కొత్త ప్రభుత్వ హయాంలో కొత్త టీమ్ ఏర్పాటుకు కసరత్తు చేస్తున్నట్లు సమాచారం.

# పేకాట స్థావరంపై పోలీసుల దాడి..

**- తప్పించుకునే ప్రయత్నంలో మూడవ అంతస్థునుంచి దూకిన వ్యక్తి**

**- తీవ్రగాయాలతో ఆసుపత్రిలో మృతి**



**సికింద్రాబాద్** పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి చేయగా తప్పించుకునే క్రమంలో ఓ వ్యక్తి మూడవ అంతస్థుపై నుంచి దూకడంతో మృతి చెందిన ఘటన లాలాగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే... లాలాపేటలోని శాంతినగర్ కు చెందిన వినయ్ కుమార్(35) ప్రైవేటు ఉద్యోగి. గురువారం రాత్రి లక్ష్మీనగర్ ప్రాంతంలోని ఓ భవనంపై కొందరు వ్యక్తులు గుట్టు చప్పుడు కాకుండా పేకాట అడుతున్నారు. అయితే, వినయ్ కుమార్ అనే వ్యక్తి కూడా రాత్రి 10 గంటల సమయంలో అక్కడికి వెళ్లాడు. ఈ క్రమంలో పేకాట ఆడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం అందుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి చేశారు. పోలీసులను గమనించిన కొందరు జూదరులు వెంటనే అక్కడి నుంచి పరారయ్యారు. వినయ్ కుమార్ కూడా తప్పించుకునే ప్రయత్నం లో మూడవ అంతస్తు పైనుంచి కిందకు దూకాడు. దీంతో తీవ్ర గాయాలైన వినయ్ ను స్థానికులు అంబులెన్స్ ద్వారా సికింద్రాబాద్ లోని యశోదా ఆస్పత్రికి తరలించగా...చికిత్స పొందుతూ మృతి చెందాడు. లాలాగూడ పోలీసులు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ఆలయంలో చోరీ



**మేడ్చల్** గుర్తుతెలియని వ్యక్తులు గుడిలో చొరబడి దొంగతనం చేసిన సంఘటన జినమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.స్థానికుల వివరాల ప్రకారంలాల్ గడి మలక్పేట్ మెయిన్ రోడ్డు వద్ద గల శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో గుర్తుతెలియని వ్యక్తులు గురువారం అర్ధరాత్రి గుడిలోకి చొరబడి చోరీ చేశారు. దాదాపు కేజీ వెండి దొంగతనం జరిగినట్లు గుడి పంతులు మనోహర్ తెలిపారు. దొంగతనం సంబంధించిన సీసీ కెమెరా ఫుటేజ్ పోలీసులు పరిశీలిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్టు పోలీసులు తెలిపారు

# బిట్టుపల్లిలో అక్రమ మట్టి తవ్వకాలు

**పెద్దపల్లి** పెద్దపల్లి జిల్లా మంథని మండలం బిట్టుపల్లి గ్రామ శివారులోని పెద్ద చెరువు లో కేవలం నాలుగు రోజుల పర్మిషన్ తో అనుమతులు తీసుకుని వచ్చి చెరువు వద్ద ఎవరు అధికారులు లేకపోవడంతో మట్టి మాఫియా దొంగలు రాత్రి పగలు అని తేడా లేకుండా గత 15 రోజులుగా యంత్రాలతో భారీ ఎత్తున మట్టి తవ్వకాలు జోరుగా సాగిస్తున్నారు. ఇటుక బట్టీలకు చెందిన కొంతమంది యజమానులు, రాజకీయ నాయకులు రెచ్చిపోతున్నారు. సుమారు 600 ఎకరాల పెద్ద చెరువులో గత 15 రోజులుగా పదుల సంఖ్యలో జేసీబీ లు, వందల సంఖ్యలో లారీలతో ఓవర్ లోడ్ తో అక్రమంగా కరీంనగర్ జిల్లాలోని ఇటుక బట్టీలకు మట్టి రవాణా చేస్తున్నారు. ఇసుక, మట్టి తవ్వకాలకు ఎలాంటి అనుమతులు లేవని గత నెలలో జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. కలెక్టర్ ఆదేశాలను బేఖాతరు చేసిన మట్టి మాఫియా విచ్చలవిడిగా చెరువులో చొరబడి యంత్రాలు పెట్టి మట్టిని అక్రమంగా తరలిస్తున్నారు. మట్టి తవ్వకాలు జోరుగా సాగుతున్నా మండలంలో, జిల్లా కేంద్రంలో అధికారులు ఎవరు పట్టించుకునే నాధుడే లేదు, జిల్లాలో ఇంత పెద్ద ఎత్తున మట్టి మాఫియా గత 15 రోజులుగా మట్టి తీస్తున్న అధికారులు స్పందించడం లేదని పలువురు ఆవేదన చెందుతున్నారు.

# నవగ్రహాల చుట్టూ ప్రదక్షణలు చేస్తున్న శునకం..

**రాజన్న సిరిసిల్ల** ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లిలో అద్భుత ఘట్టం చోటుచేసుకుంది. గురువారం శని జయంతి సందర్భంగా గ్రామంలోని గీత మందిరంలో ఉన్న నవ గ్రహాల వద్ద ఓ శుకనం 11 ప్రదక్షిణలు చేయడం అందరిని ఆశ్చర్య పరిచింది. మాములుగా అయితే శని జయంతి సందర్భంగా భక్తులు ఆలయంలోని నవ గ్రహాల చుట్టూ ప్రదక్షిణలు చేయడం మాములే కానీ ఒక శునకం ఇలా నవ గ్రహాల చుట్టూ తిరగడం సర్వత్రా ఆసక్తిని కలిగిస్తుంది. ఇది కాస్త అక్కడున్న వారు వీడియో తీసి పోస్ట్ చేయగా సోషల్ మీడియాలో తెగ వైరల్ గా మారిపోయింది.

# ఎం.ఆర్.పల్లి సర్కిల్లో తెలుగు యువత, టి.ఎన్.ఎస్.ఎఫ్ నేతల సంబరాలు

**తిరుపతి** తిరుపతి నగరం ఎం.ఆర్.పల్లి సర్కిల్లో తెలుగు యువత, టి.ఎన్.ఎస్.ఎఫ్ నేతలు సంబరాలు చేసుకున్నారు. అభివృద్ధి ఆరంభం అంటూ ప్లకార్డుల ప్రదర్శన చేసారు. భారీ కేక్ కట్ చేసారు. బై బై వైసీపీ అంటూ నినాదాలు చేసారు.తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి నాయుడు మాట్లాడుతూ రాష్ట్రానికి పట్టిన శని వదిలిపోయింది. రాష్ట్రాన్ని వెలుగులోకి తీసుకెళ్లే వ్యక్తి రాబోతున్నాడు. ఈనెల 12న సీఎంగా చంద్రబాబు ప్రమాణస్వీకారం చేయబోతున్నారు. మెగా డీఎస్సీ పై మొదటి సంతకం చంద్రబాబు చేస్తారు. 20 లక్షల ఉద్యోగాలను నిరుద్యోగులకు ఇవ్వనున్నారు. ఏపీకి నూతన పరిశ్రమలు రాబోతున్నాయి. వైసిపి అరాచక పాలన తో విసిగిన యువత, టిడిపి అధికారం లోకి రాగానే ఆనందంగా ఉన్నారు. చంద్రబాబు వెంట రాష్ట్ర ప్రజలు , విద్యార్థి యువత నడుస్తారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని అన్నారు.

# సీఎం అయిన తరువాత జగన్ బాగా మారిపోయారు

**తిరుపతి:** బిజేపి నేత, మాజీ ఎంపీ వరప్రసాద్ మీడియాతో మాట్లాడారు. నేను ఎంపీగా ఉండగా జగన్ నా సలహాలు పాటించారు. సీయం గా గెలుచిన తరువాత జగన్ బాగా మారిపోయారు. రెడ్డి సామాజిక వర్గంలో ధనంజయరెడ్డి, విజయసాయిరెడ్డి,సజ్జల మిథున్ రెడ్డి వలనే వైసీపీ వీడాల్సి వచ్చింది. వైసీపీలో సొంత పార్టీ వారిపై కేసులు పెట్టించిన ఘనత సజ్జలది. సిలికా,ఇసుకా అక్రమ రవాణా అడ్డు కోవడం వారికి తప్పుగా కన్పించింది. రిటైర్ ఐఏఎస్ అధికారిగా నాకు పాలనపై అవగాహన ఉంది. అక్రమాలు అడ్డుకున్న కారణంగా వైసీపీలో టిక్కెట్ దక్కకున్న భాధపడలేదు. ప్రజలకు సేవ చేయాలని చంద్రబాబు, మోడి ఆలోచనలు నచ్చి బిజేపిలో చేరి టికెట్ పొందాను. సహజ వనరులు దోచుకున్న బియ్యపు మదుసూదన్ రెడ్డి, మిథున్ రెడ్డిలపై జగన్ కు పిర్యాదు చేసినా ఎలాంటి చర్య తీసుకులేదు. వెనకబడిన వర్గాలకు అబిప్రాయాలకు జగన్ గౌరవించే స్వభావం లేదు. జగన్ కోటరీలోని ఐదారుమంది రెడ్ల వలనే వైసీపీ ఘోరంగా ఓడిపోయిందని అన్నారు. ఓటమి చెందినా నా వంతుగా తిరుపతి పార్లమెంటు ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధికి కృషి చేస్తాను. రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజం. చాలాతక్కువ మెజారిటీతో ఓడిపోయాను.

గతంలో జగన్,విజయసాయి రెడ్డి, మిథున్ రెడ్డి లకి సలహాలు ఇచ్చినా పెడచెవిన పెట్టారు. జగన్ జైల్లో వున్నప్పుడు మంచి మనిషిగా బయటికి వచ్చినప్పుడు స్వార్థ పరుడిగా వ్యవహరించారు. గడచిన 5సంవత్సరాలు ప్రజాస్వామ్యం లేదు. నియంతృత్వం,అరాచక పాలన నుంచి కాపాడుకోవడానికి బీజేపీ లో చేరాను.

దీనికి అంతం చేయడానికి ముందుకు వచ్చిన చంద్రబాబు,పవన్ కళ్యాణ్ ని అభినందిస్తున్నాను. ఏ ఒక్క సామాజిక వర్గానికి కూడా మోడీ,బీజేపీ అన్యాయం చేయలేదు. తిరుపతిలో నేను గత 15 సంవత్సరాల్లో పలు అభివృద్ధి పనులు చేశాను. ఏపీకి ప్రత్యేక హోదా ను కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తుందని అన్నారు.

# వైసీపీ ఘోర ఓటమి.. కీలక నేత రాజీనామా

**గుంటూరు** గుంటూరు జిల్లాలో వైసీపీకి ఎదురుదెబ్బ తగిలింది. ఆ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు మాజీ మంత్రి రావెల కిశోర్ బాబు ప్రకటించారు. '4 దశాబ్దాలుగా మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎస్సీ వర్గీకరణ కోసం జరుగుతున్న ఉద్యమం చివరి దశకు వచ్చింది. మోదీ, చంద్రబాబు నాయకత్వంలో ఈ సమస్యకు పరిష్కారం దొరుకుతుందని నమ్ముతున్నా. సమాజ సేవ కొనసాగిస్తూ, అంబేద్కర్ ఆశలు, ఆశయాలు, ఆదర్శాలను ముందుకు తీసుకెళ్తా' అని ఆయన వెల్లడించారు.




# కన్నప్ప టీజర్ 14న విడుదల

**- కేన్స్‌లో అద్భుత స్పందన వచ్చిందన్న మంచు**

అత్యంత భారీ నిర్మాణవ్యయం, అత్యాధునిక సాంకేతికతో రూపొందుతున్న ఫాంటసీ డ్రామా 'కన్నప్ప'. మంచు విష్ణు టైటిల్ రోల్ పోషిస్తున్న ఈ చిత్రానికి సంబంధించిన క్రేజీ అప్‌డేట్ వచ్చేసింది. ఈ మూవీ టీజర్‌ను విడుదల చేయనున్నట్లు కథానాయకుడు విష్ణు తెలిపారు. ఎక్స్ వేదికగా ఈ విషయాన్ని తెలియజేస్తూ పోస్ట్ పెట్టారు. 'కేన్స్‌లో అద్భుతమైన స్పందన వచ్చిన తర్వాత ఈ విషయాన్ని మీతో పంచుకోవడానికి ఎంతో థ్రిల్‌గా అనిపిస్తోంది. పురాణగాథ 'కన్నప్ప' మూవీ టీజర్‌ను జూన్ 14న మీ ముందుకు తీసుకొస్తున్నాం. ఈ చిత్రానికి నా గుండెల్లో ప్రత్యేక స్థానం ఉంది.

ఇక కన్నప్ప ప్రపంచంలోకి మిమ్మల్ని ఆహ్వానించకుండా ఉండలేను' అని పేర్కొన్నారు. పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతున్న ఈ చిత్రాన్ని ముఖేష్ కుమార్ సింగ్ తెరకెక్కిస్తున్నారు. మోహన్‌బాబు నిర్మిస్తున్నారు. ఇటీవల జరిగిన షెడ్యూల్‌లో బాలీవుడ్ హీరో అక్షయ్‌కుమార్ పాల్గొన్నారు. అక్షయ్ ఈ చిత్రంలో శివుడి పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. నందీశ్వరుడి పాత్రను ప్రభాస్ పోషించనున్నట్లు ప్రచారం సాగుతోంది. వీరితో పాటు మోహన్‌లాల్, శివరాజ్‌కుమార్, ఆర్.శరత్‌కుమార్, బ్రహ్మానందం తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. స్టీఫెన్ దేవస్సే, మణిశర్మ సంగీతం అందిస్తున్నారు. 'కన్నప్ప' చిత్రం అత్యధిక భాగాన్ని న్యూజిలాండ్‌లో చిత్రీకరించారు. ప్రస్తుతం ముగింపు దశ చిత్రీకరణలో ఉన్న ఈ సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకురానుంది.

# విదేశాల్లో కల్కి క్రేజీ అదుర్స్

**విడుదలకు ముందే భారీగా టిక్కెట్ల బుకింగ్**




సినీ ప్రియులు ఉత్కంఠగా ఎదురుచూస్తున్న సినిమా 'కల్కి 2898 ఏడీ'. ప్రభాస్ హీరోగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సైన్స్ ఫిక్షన్ థ్రిల్లర్ జూన్ 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఓవర్సీస్‌లో ఈ సినిమా జూన్ 26నే విడుదల కానుంది. అక్కడ దీని అడ్వాన్స్ బుకింగ్స్ ఓపెన్ చేయగా టికెట్స్ హాట్ కేకుల్లా అమ్ముడవుతున్నాయి. విదేశాల్లో ఈ చిత్రాన్ని 124 లోకేషన్లలో విడుదల చేయనున్నారు. ఇప్పటి వరకు 116 థియేటర్లలో అడ్వాన్స్ బుకింగ్స్ ఓపెన్ చేయగా ఒక్కరోజులోనే 4933 టికెట్స్ అమ్ముడయ్యాయి. త్వరలోనే థియేటర్ల సంఖ్య పెంచనున్నట్లు సమాచారం. ఈ చిత్రంలో అమితాబ్ బచ్చన్ అశ్వత్థామ పాత్రలో కనిపించనున్న సంగతి తెలిసిందే. తాజాగా ఆయన తన బ్లాగ్‌లో షేర్ చేసిన ఓ అప్‌డేట్ అభిమానుల్లో జోష్ నింపుతోంది. 'మరో బిజీ డే. నా అప్‌కమింగ్ సినిమాలోని పాటకు సంబంధించిన పనుల్లో బిజీగా ఉన్నాను. త్వరలోనే అది మీ ముందుకు రానుంది' అని తెలిపారు. దీంతో కల్కి (ఐజీ÷ఖతి 2898 ౦ఆ) పోస్ట్ ప్రొడక్షన్ పనులే అని అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు. ఈ చిత్రబృందం కూడా అమితాబ్‌కు సంబంధించిన కొత్త పోస్టర్‌ను పంచుకొని జూన్ 10న ట్రైలర్ రానున్నట్లు తెలిపింది. ప్రభాస్ (ఖసజీశిరజీబ) సరసన దీపిక పదుకొణె నటిస్తుండగా.. సీనియర్ హీరో కమల్ హాసన్ విలన్ పాత్రలో కనిపించనున్నారు. అలాగే పశుపతి, దిశా పటానీ కీలక పాత్రలు పోషిస్తున్నారు.

# సూపర్ మ్యాన్‌గా అరవింద్ కృష్ణ

టాలీవుడ్ యాక్టర్ అరవింద్ కృష్ణ బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తున్నాడని తెలిసిందే. అరవింద్ కృష్ణ హీరోగా నటిస్తోన్న తాజా ప్రాజెక్ట్ ఏ మాస్టర్ పీస్ . సుకు పూర్వజ్ దర్శకత్వం వహిస్తున్నాడు. తెలుగు సూపర్ హీరోగా వస్తోన్న ఈ సినిమా నుంచి నేనేంటో, నేనెవరో ఇదే.. గేమ్ ఆన్.. అంటూ లాంఛ్ చేసిన లుక్ ఇప్పటికే నెట్టింట హల్ చల్ చేస్తోంది. చాలా రోజుల తర్వాత ఈ మూవీ అప్‌డేట్ అందించింది అరవింద్ కృష్ణ టీం. పురాణాల నుంచి కొత్త సూపర్ హీరో ఉద్భవించాడు. టీజర్ లాంచ్ ఈవెంట్‌తో మాస్టర్‌పీస్ సూపర్ హీరో యూనివర్స్‌ను లాంఛ్ చేస్తోందంటూ టీజర్ అప్‌డేట్ అందించారు. తాజా లుక్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. ఈ మూవీలో అరవింద్ కృష్ణ సూపర్ మ్యాన్‌గా అలరించబోతున్నట్టు ఇప్పటికే విడుదల చేసిన లుక్స్ చెబుతున్నాయి. ఏ మాస్టర్ పీస్‌లో మనీష్ గిలాడా విలన్‌గా నటిస్తున్నాడు. ఇంతకీ ఈ సూపర్ విలన్‌ను డైరెక్టర్ ఎలా చూపించబోతున్నాడనేది సస్పెన్స్ నెలకొంది. ఏ మాస్టర్ పీస్ నుంచి లాంఛ్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్లు సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాయి. ఈ మూవీలో బిగ్‌బాస్ ఫేం అషు రెడ్డి ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. ఈ చిత్రాన్ని సినిమా బండి ప్రొడక్షన్ బ్యానర్‌పై శ్రీకాంత్ కంద్రగుల తెరకెక్కిస్తున్నాడు. అరవింద్ కృష్ణ దీంతోపాటు వన్ ఆఫ్ ది లీడ్ రోల్‌లో అండర్ వరల్డ్ బిలియనీర్స్ లో కూడా నటిస్తున్నాడు. యాక్షన్ థ్రిల్లర్ జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ మూవీని గగన్ గోపాల్ ముల్క డైరెక్ట్ చేస్తున్నాడు. ఇప్పటికే లాంఛ్ చేసిన సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ నెట్టింట చక్కర్లు కొడుతోంది. ఈ మూవీ కొత్త అప్‌డేట్ రావాల్సి ఉంది.



# శంకర్, అజిత్ కాంబినేషన్ సూపర్

**సినీ ఇండస్ట్రీలో అప్పుడప్పుడు కొన్ని క్రేజీ కాంబినేషన్స్‌కు సంబంధించిన వార్తలు తెరపైకి వస్తుంటాయని తెలిసిందే.**



ఇప్పుడలాంటి వార్తే ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. ఇంతకీ ఆ క్రేజీ కాంబో ఏంటనుకుంటున్నారా..? తల అజిత్‌కుమార్ , స్టార్ డైరెక్టర్ శంకర్. ఈ ఇద్దరు స్టార్ సెలబ్రిటీలు గత వారం చెన్నైలో కలిశారని, వీరి కలయికలో సినిమా వచ్చే అవకాశాలున్నాయని ఇండస్ట్రీ సర్కిల్‌లో ఇంట్రెస్టింగ్ గాసిప్ ఒకటి హల్ చల్ చేస్తోంది. ఇద్దరి మధ్య చర్చలు సఫలమయ్యాయని, అన్నీ కుదిరితే త్వరలోనే గుడ్ న్యూస్ వినే టైం రాబోతుందని జోరుగా టాక్ నడుస్తోంది. దీనిపై ఏదైనా అప్‌డేట్ వస్తుందేమో చూడాలంటున్నారు మూవీ లవర్స్. ఇదే నిజమైతే ఈ ఇద్దరి కాంబోలో రాబోతున్న తొలి ప్రాజెక్ట్ కానుంది. అజిత్‌కుమార్, శంకర్ ప్రస్తుతం తమ తమ సినిమాలతో బిజీగా ఉన్నారు. శంకర్ భారతీయుడు సీక్వెల్ కమల్ హాసన్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న ఇండియన్ 2తోపాటు రాంచరణ్ నటిస్తోన్న గేమ్‌చేంజర్ సినిమాలతో బిజీగా ఉన్నాడు. ఈ రెండు సినిమాలు విడుదల తర్వాత మరి అజిత్ కుమార్ సినిమాపై ఏదైనా వార్త బయటకు వస్తుందేమో చూడాలంటున్నారు. అజిత్‌కుమార్ ప్రస్తుతం మగిజ్ తిరుమేని విద్యాముయార్చి సినిమా చేస్తుండగా.. షూటింగ్ దశలో ఉంది. ఈ మూవీలో త్రిష ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. బాలీవుడ్ స్టార్ యాక్టర్ సంజయ్ దత్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. అజిత్‌కుమార్ మరోవైపు గుడ్ బ్యాడ్ అగ్లీ సినిమాలో కూడా నటిస్తున్నాడు.

# రామ్‌చరణ్ ఫ్యాన్‌గా మారిన అలెగ్జాండర్ అలెక్స్



గ్లోబల్ బాక్సాఫీస్ వద్ద సూపర్ క్రేజ్ సంపాదించుకొని ప్రపంచవ్యాప్తంగా కోట్లాదిమంది ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకున్న అతి కొద్ది మంది టాలీవుడ్ యాక్టర్లలో ఒకడు రాంచరణ్ . ఆర్ఆర్ఆర్ సినిమాతో వరల్డ్‌వైడ్‌గా అదిరిపోయే స్టార్ ఇమేజ్‌తో గ్లోబల్ స్టార్‌గా మారిపోయాడు. రాంచరణ్‌కు ఇప్పటికే చాలా మంది సెలబ్రిటీలు అభిమానులుగా మారిపోయారని తెలిసిందే. తాజాగా ఈ జాబితాలో అమెరికన్ పాపులర్ డీజే బ్యాండ్ ది చైన్ స్మోకర్స్ చేరిపోయింది. ది చైన్ స్మోకర్స్ మెంబర్ అలెగ్జాండర్ అలెక్స్ ఓ షోలో ఈ విషయాన్ని చెప్పాడు. మీకు ఒకవేళ అవకాశమొస్తే ఏ బాలీవుడ్ లేదా భారతీయ నటుడితో పనిచేయాలనుకుంటున్నారు.. అని ది చైన్ స్మోకర్స్ మెంబర్ అలెగ్జాండర్ అలెక్స్ పాల్‌ను అడిగాడు యాంకర్. దీనికి రాంచరణ్ అని సమాధానం ఇచ్చాడు అలెక్స్ . ఆర్ఆర్ఆర్‌లో నమ్మశక్యం కాని యాక్టింగ్‌తో అదరగొట్టేశాడని అన్నాడు. ఈ కామెంట్స్‌తో రాంచరణ్ క్రేజ్ ఏ రేంజ్‌లో పెరిగిపోయిందో మరోసారి అర్థమవుతుంది. రాంచరణ్ ప్రస్తుతం ఆర్‌సి 15గా వస్తోన్న గేమ్ చేంజర్ షూటింగ్‌ను పూర్తి చేసే పనిలో ఉన్నాడని తెలిసిందే. మరోవైపు బుచ్చిబాబు సాన దర్శకత్వంలో ఆర్‌సీ 16గా స్పోర్ట్స్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న సినిమాలో కూడా నటిస్తున్నాడు. ఈ మూవీని సుకుమార్ రైటింగ్స్-మైత్రీ మూవీ మేకర్స్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. దీంతోపాటు హోం బ్యానర్ సుకుమార్ రైటింగ్స్‌పై సుకుమార్ దర్శకత్వంలో ఆర్‌సీ 17లో కూడా నటిస్తున్నాడు.

# మోడీతో అకీరా.. ఆనందం పట్టలేకపోతున్నా

**- ఎమోషనల్ పోస్ట్ పెట్టిన రేణూదేశాయ్**



ఆంధ్ర ఎన్నికల్లో పవన్ కల్యాణ్ అఖండ విజయం సాధించినప్పటి నుంచి అకీరా తండ్రితోనే ఉంటున్నారు. అతడిని రాజకీయ ప్రముఖులకు పరిచయం చేస్తున్నారు పవన్. తాజాగా ప్రధాని మోదీని వీరు కలిసిన విషయం తెలిసిందే. దీనిపై తల్లి రేణు దేశాయ్ ఓ ఎమోషనల్ పోస్ట్ పెట్టారు.'నాకు మొదటి నుంచి భాజపా అంటే అభిమానం. మోదీ పక్కన నా కుమారుడిని చూస్తుంటే ఎంతో ఆనందంగా, ఎమోషనల్‌గా ఉంది. దానిని మాటల్లో వర్ణించలేను. మోదీ గారిని కలిశాక అకీరా నాకు ఫోన్ చేసి తన అనుభూతిని పంచుకున్నాడు. ఆయన చాలా గొప్ప వ్యక్తి అని. తన చుట్టూ ఓ పాజిటివ్ వైబ్ ఉందని చెప్పాడు' అని రాసుకొచ్చారు. తాజాగా జరిగిన ఎన్డీయే కూటమి నేతల సమావేశానికి పవన్ తన కుటుంబంతో సహా హాజరయ్యారు. తన కుమారుడు అకీరాను సైతం దిల్లీకి తీసుకెళ్లారు. కూటమి నేతల భేటీ ముగిసిన అనంతరం మోదీకి తన కుటుంబాన్ని పరిచయం చేశారు. ఈ సందర్భంగా అకీరా ప్రధాని మోదీకి నమస్కరిస్తుండగా అతడి భుజంపై చేయి వేసి మోదీ మాట్లాడుతున్న ఫోటోలు వైరల్ అవుతున్నాయి. వీటినే ఇన్‌స్టాలో రేణూ దేశాయ్ పంచుకున్నారు.

# నీ పెళ్ళాం వండితే బొద్దింక రాదా

## - బిర్యానీలో బొద్దింక హొటల్ యజమాని సమాధానం

- ఖంగుతిన్న ఫుడ్ సేఫ్టీ అధికారులు
- హొటల్లో తిన్నామంటే అనారోగ్యం తప్పదు
- కాలం చెల్లిన పాలతో చాయ్, కాఫీలు



**ఖమ్మం (ప్రశ్న న్యూస్)** నిత్యం పని ఒత్తిడితో ఉండే వారు వీక్ ఎండ్ లో ఫ్యామిలీతో, ఫ్రెండ్స్ తో హూటల్, రెస్టారెంట్ కి వెళ్లి ఇష్టమైన బిర్యాని తీంటుంటారు. ఈ మధ్య ఆహార భద్రతా అధికారులు వరుస దాడుల్లో సంచలన విషయాలు బయటపడుతున్నాయి. దానితో హొటల్స్ వెళ్లి భోజనం చేయాలంటేనే భయపడుతున్నారు జనం. భోజన ప్రియులకు ఇటీవల అనేక చేదు వార్తలు వినిపిస్తూనే ఉన్నాయి. తెలంగాణ వ్యాప్తంగా పలు ప్రధాన నగరాల్లోని హూటల్స్, రెస్టారెంట్స్‌లో ఆహారం, పాలు కల్తీ జరుగుతున్నట్లు ఆహార భద్రతా అధికారులు గుర్తించారు. కొన్ని హూటల్స్, రెస్టారెంట్స్ లో అస్సలు నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదని వారి గుట్టు బట్టబయలు చేసిన ఎలాంటి మార్పు రాలేదు. పలు హొటళ్ల రెస్టారెంట్ల యజమానులపై చర్యలు తీసుకుంటున్నారా టాస్క్ ఫోర్స్ అధికారులు అన్న సందేహం కలుగుతుంది. ఇప్పటి వరకు పలు హూటళ్లు, రెస్టారెంట్లలో దాడి చేసి నాణ్యతలేని ఆహారాన్ని సీజ్ చేశారు. తాజాగా ఓ హూటల్ కి చెకింగ్ కోసం వెళ్లిన అధికారులకు హూటల్ యజమాని షాకింగ్ సమాధానం ఇవ్వడంతో తెల్లముఖాలు వేసుకోవాల్సి వచ్చింది. ఇంతకీ ఆ హూటల్ లో ఏం జరిగింది అన్న విషయం గురించి తెలుసుకుందాం, వివరాల్లోకి వెళితేగత కొన్నిరోజులుగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నాణ్యతలేని ఆహారం, గడువు దాటిన పదార్థాలు వినియోగిస్తూ ప్రజల ఆరోగ్యం, ప్రాణాలతో చెలగాటమాడుతున్న హూటల్స్, రెస్టారెంట్స్ పై టాస్క్ ఫోర్ కొరఢా ఝులిపిస్తున్నారు. అయినా వాళ్ల పద్ధతిలో ఏమాత్రం తేడా లేకుండా నాణ్యతలకు తిలోదకాలు ఇస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. దారుణం ఏంటంటే గడువు తీరిన పాల ప్యాకెట్లను తక్కువ ధరకు కొనుగోలు చేసి టీ, కాఫీ చేస్తున్నారు. బూజు పట్టిన మంసాహారంతో బిర్యానీ వండుతున్నారు. మాడి మసైపోయిన నాసిరకం నూనెలనే వాడుతున్నారు. వంట గదుల్లో కనీస నిబంధనలు పాటించకుండా అశుభ్రంగా ఉంచుతున్నారు. అలాంటి వారిపై ఫుడ్ టాస్క్ ఫోర్స్ సీరియస్ యాక్షన్ తీసుకుంటుంది. ఇప్పటికే పలు హూటల్స్, రెస్టారెంట్స్ లో ఉన్న నాణ్యతలేని ఆహారపదార్థలు సీజ్ చేసి యజమానులపై చర్యలు తీసుకుంటుంది. ఇదిలా ఉంటే ఆహార భద్రతా అధికారులకు ఓ విచిత్రమైన అనుభవం ఎదురైంది. ఖమ్మంలోని లకారం ట్యాంక్ బండ్ వద్ద రాయల్ గ్రాండ్ రెస్టారెంట్ లో ఓ వ్యక్తి చికెన్ తింటుండగా అందులో బొద్దింక వచ్చింది. వెంటనే సదరు బాధితుడు ఫుడ్ సేఫ్టీ అధికారులకు ఫిర్యాదు చేశాడు. దీంతో రంగంలోకి దిగిన అధికారులు జయమానికి దీనిపై వివరణ కోరగా 'ఇంట్లో మీ పెళ్లాం వండిన బిర్యానీలో బొద్దింక రాదా.? అంటూ దురుసుగా సమాధానం ఇచ్చాడు. దీంతో ఖంగుతిన్న అధికారలు దీనిపై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియో, ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇటీవల హైదరాబాద్ లోని ఆర్టీసీ క్రాస్ రోడ్డు వద్ద ఓ హూటల్‌లో చికెన్ బిర్యానీలో బల్లి కనిపించడం తీవ్ర కలకలం రేపిన విషయం తెలిసిందే. ఫుడ్ సేఫ్టీ అధికారులు నాణ్యత పాటించని హెూటల్ లను సీజ్ చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# వాట్సప్‌లోనూ 'వెరిఫైడ్ బ్లూ టిక్' మార్క్



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** 'ఎక్స్'లో మాదిరిగా త్వరలోనే వాట్సప్ ఖాతాదారులకు కూడా వెరిఫైడ్ బ్లూ టిక్ రాబోతోంది. భారత్‌లోని 'వాట్సప్ బిజినెస్' యూజర్లకు ఈ కొత్త ఫీచర్‌ను మెటా పరిచయం చేయబోతోంది. బ్రెజిల్‌లోని సావో పాలోలో జరిగిన మెటా వార్షికోత్సవ కార్యక్రమంలో కంపెనీ వ్యవస్థాపకుడు మార్క్ జుకర్ బర్గ్ ప్రకటించారు. తొలుత భారత్‌తో పాటు, బ్రెజిల్, ఇండోనేషియా, కొలంబియా దేశాలలోని యూజర్లకు ఈ ఫీచర్ అందుబాటులోకి తీసుకురానున్నారు. 'వాట్సప్ వెరిఫైడ్ టిక్ మార్క్' ద్వారా చట్టబద్ధ సంస్థలు, వ్యాపార సంస్థల ప్రామాణికత, షాప్‌లు (స్టోర్లు), సేవలకు సంబంధించిన అసలైన వాట్సప్ ఖాతాలను గుర్తించవచ్చునని జుకర్ బర్గ్ వెల్లడించారు. మెటా వెరిఫైడ్ బ్యాడ్జ్‌ని ఆధారంగా యూజర్లు ధ్రువీకరించుకోవచ్చు అని పేర్కొన్నారు. వ్యాపారస్తులు నకిలీ వాట్సప్ ఖాతాల ముప్పు నుంచి తప్పించుకోవచ్చునని జుకర్ బర్గ్ వివరించారు. కాగా ఇప్పటికే ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్‌లకు వెరిఫైడ్ టిక్‌ను మెటా అందుబాటులోకి తీసుకొచ్చిన విషయం తెలిసిందే.

# ప్రమాదంలో అన్నారం, సుందిళ్ల బ్యారేజ్‌లు



## - ఆ సంస్థకు హెచ్చరికలు

**జయశంకర్ భూపాలపల్లి (ప్రశ్న న్యూస్)** కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం బ్యారేజ్ లో జరుగుతున్న పనులు సంతృప్తికరంగా ఉన్నాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. సుందిళ్ల పనులు లేట్ చేస్తున్నారని నవయుగ సంస్థను హెచ్చరించామని మంత్రి ఉత్తమ్ తెలిపారు. తెలంగాణ భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి శుక్రవారం నాడు మేడిగడ్డ, అన్నారం మ్యారేజ్ లను సందర్శించారు. అన్నారం బ్యారేజ్ లో జరుగుతున్న మరమ్మతులకు సంబంధించిన పనులను పరిశీలించారు. గత ఏడాది బీఆర్ఎస్ హయాంలో కుంగిన పిల్లర్ల వర్క్ పురోగతిని ఇరిగేషన్ అధికారులను మంత్రి అడిగి తెలుసుకున్నారు. అనంతరం అన్నారం సరస్వతి బారేజ్ ను పరిశీలించిన ఉత్తమ్ కుమార్ రెడ్డి బ్యారేజ్ పరిస్థితులను సమీక్షించారు. అనంతరం మంత్రి ఉత్తమ్ మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నికల కోడ్ ఉన్నందున ఇన్నిరోజులపాటు కాళేశ్వరం ప్రాజెక్టుపై రివ్యూ వీలుకాలేదనీ ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ మధ్యంతర నివేదిక పనుల పురోగతిని పరిశీలించామన్నారు.

### - బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.94 వేల కోట్ల అప్పు

గత ప్రభుత్వం 94 వేల కోట్లు అప్పు తెచ్చి కాళేశ్వరం కట్టిందన్నారు. కానీ నాణ్యతా లోపం వల్ల.. ఆ అప్పులపై వడ్డీలు కడుతున్నా, ప్రాజెక్టు నిరుపయోగంగా ఉందని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. గత ప్రభుత్వ హయంలోనే మేడిగడ్డ బ్యారేజ్ కుంగిందని అందరికీ తెలుసన్నారు. అన్నారం, సుందిళ్ల బ్యారేజ్ లు ప్రమాదంలో ఉన్నాయని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వారం రోజుల్లోనే బ్యారేజ్ లను ఎన్డీఎస్ఏ కు అప్పగించామని చంద్రశేఖర్ అయ్యర్ ఆధ్వర్యంలో నిపుణుల కమిటీ మధ్యంతర సూచనలు చేసిందన్నారు. మూడు బ్యారేజ్ ల గేట్లు ఎత్తాలని నిపుణుల కమిటీ చెప్పిందని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. మరమ్మత్తులు చేసినా, నీటి నిల్వచేయొద్దని హెచ్చరించినట్లు గుర్తుచేశారు. బ్యారేజ్ పరీక్షలు, మరమ్మతుల ఖర్చు నిర్మాణ సంస్థలే బరిస్తున్నాయని మంత్రి తెలిపారు. మేడి గడ్డ, అన్నారం బ్యారేజ్ లో జరుగుతున్న పనులు సంతృప్తికరంగా ఉన్నాయన్నారు. సుందిల్ల పనులు లేట్ చేస్తున్నారని నవయుగ సంస్థను హెచ్చరించామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.

# ఖజానా లోటుపై ప్రభుత్వం సమిక్ష

- ఆదాయ మార్గాలపై ప్రత్యేక దృష్టి
- ఎల్ఆర్ఎస్ క్లియర్ చేయాలని నిర్ణయం
- వివిధ శాఖాధికారులతో భట్టి సమీక్ష



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** ఖజానా లోటుపై ప్రభుత్వం కసరత్తు మొదలు పెట్టింది. ఆదాయ మార్గాలపై అన్వేషణ చేపట్టింది. ఆదాయం పెంచుకుంటే తప్ప అప్పులకు వడ్డీలు కట్టలేని దుస్థతి ఏర్పడింది. ఈ క్రమంలో వివిధ శాఖల అధికారులతో డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క సమీక్షించారు. మంత్రులు పొంగులేటి, పొన్న ప్రభాకర్‌లు కూడా ఇందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎల్ఆర్ఎస్‌పై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ దరఖాస్తులు సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. పెండింగ్‌లో ఉన్న వాటిని వేగంగా పరిష్కరించాలని ఆదేశించారు. ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందే ఈ పక్రియ ప్రారంభమైందని, సంబంధిత దరఖాస్తులను పూర్తి చేయడంలో ఎందుకు నిర్లక్ష్యంగా ఉన్నారని ప్రశ్నించారు. పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ ముందే ఒఖా దరఖాస్తులు పూర్తిచేయకపోవడానికి గల కారణాలపై సమీక్షించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. ఈ పక్రియను త్వరగా పూర్తి చేసి ఖజానాకు అదనపు ఆదాయం సమకూర్చాలని కోరారు. పూర్తిగా అర్హత ఉన్న స్థలాలకే ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీం అమలు చేయాలని, ప్రభుత్వ భూములు కబ్జా చేసి ఈ పథకం కింద ప్రయోజనం పొందే ప్రమాదం పొంచి ఉందని డిప్యూటీ సీఎం అధికారులకు సూచించారు. రాష్ట్రంలో ఆదాయం పెంచే మార్గాలు అన్వేషించాలని అధికారులను ఆదేశించారు. శుక్రవారం సచివాలయంలో వివిధ శాఖల అధికారులతో సమిక్ష సమావేశం నిర్వహించారు. ప్రధానంగా ఆర్థిక, రెవెన్యూ, ఎక్సైజ్, రవాణా, ఆరోగ్యశ్రీ విభాగాల పనితీరును సమిక్షించారు. ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. సమిక్షలో భాగంగా గత రెండు నెలల ఆర్థిక ప్రగతిని సమీక్షించారు. ఆ తర్వాత బ్జడెట్ అంచనాలకు అనుగుణంగా ఈ ఆర్థిక సంవత్సరంలోని మొదటి రెండు నెలలు కనబరిచిన పనితీరును సమీక్షించి ఆయా శాఖల్లో పనితీరు మెరుగుపరచుకోవడానికి యంత్రాంగాన్ని సిద్ధం చేసుకుని ఎలాంటి లీకేజీలు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు.

ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాన్ని పటిష్ట పరిచి బ్జడెట్ అంచనాలను అందుకోవాలని వివరించారు. ఆదాయం పెంచుకునేందుకు వాణిజ్య పన్నుల శాఖలో వేసిన కమిటీ పనితీరును డిప్యూటీ సీఎం భట్టి అడిగి తెలుసుకున్నారు. ఆదాయం పెంచుకునేందుకు కమర్షియల్ టాక్స్ విభాగాల్లో తరచూ సమిక్ష సమావేశాలు నిర్వహించాలని సూచించారు. ఆర్టీసీ ప్రస్తుతం వివిధ బ్యాంకులు, సంస్థలకు చెల్లిస్తున్న రుణాల వడ్డీ రేటును సమిక్ష చేసుకొని, తక్కువ వడ్డీ రేటు ఇచ్చే సంస్థలకు రుణాలు బదలాయింపు చేసుకుని ఆదాయం పెంచుకునే మార్గాలు అన్వేషించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. ఇటీవల సింగరేణిలో చేసిన ఈ ప్రయోగం ద్వారా వందల కోట్ల ప్రయోజనం చేకూరిన విషయాన్ని ఆర్టీసీ, రవాణా శాఖ అధికారులకు వివరించారు.

హౌసింగ్ బోర్డ్, రాజీవ్ స్వగృహ పథకాల ద్వారా నిర్మించిన ఇల్లు, వచ్చిన ఆదాయం వంటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికీ విక్రయించని ఇల్లు, ఇళ్ల స్థలాలు వాటి పరిస్థితిని సమీక్షించారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా సామాన్యుడు సంతృప్తి చెందడమే ప్రధాన లక్ష్యమని అధికారులకు సూచించారు. ఆరోగ్యశ్రీ బకాయిలను నెలవారి చెల్లించే పద్ధతిని ఆచరణలో పెడుతున్నట్టు తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రిలో అమలు చేస్తున్న ప్యాకేజీల ధరలకే ప్రైవేటు ఆస్పత్రిలో ఆయా చికిత్సలు అందించేందుకు వారిని ఒప్పించాలని, ఈ పథకం సామాజిక బాధ్యతలో భాగమని వారికి వివరించాలని, వారితో చర్చలు జరపాలని డిప్యూటీ సీఎం అధికారులను కోరారు. ఈ సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, కమర్షియల్ టాక్స్ కమిషనర్ శ్రీదేవి, రవాణా శాఖ కమిషనర్ బుద్ధ ప్రసాద్, ఆర్థిక శాఖ జాయింట్ సెక్రెటరీ హరిత, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లోకి రండి..
# రాజకీయ భవిష్యత్తు కాపాడుకోండి

### - బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు
## దానం నాగేందర్ పిలుపు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో రాజకీయ సమీకరణాలు రోజు రోజుకు మారిపోతున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత బీఆర్ఎస్ పార్టీలోని కీలక నేతలంతా కాంగ్రెస్ బాట పట్టగా ఇప్పుడు లోక్ సభ ఎన్నికల్లో ఘోర పరాభవం తర్వాత గెలిచిన ఎమ్మెల్యేలు కూడా సందిగ్ధంలో ఉన్నట్టు తెలుస్తోంది. ఈ క్రమంలోనే ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఓపెన్ ఆఫర్ ఇచ్చారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలంతా తమ రాజకీయ భవిష్యత్తు కాపాడుకోవాలంటే కాంగ్రెస్ పార్టీలోకి రావాలని.. సీఎం రేవంత్ రెడ్డి తగినంత గౌరవం ఇస్తారంటూ దానం నాగేందర్ పిలుపునిచ్చారు. లోక్ సభ ఎన్నికల్లో తన కోసం పని చేసిన నాయకులకు, కార్యకర్తలకు దానం నాగేందర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలోనే కాంగ్రెస్ పార్టీలోకి రావాలంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు ఆహ్వానం పలికారు. పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు చూసిన తర్వాత అయినా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తమ రాజకీయ భవిష్యత్తును నిర్ణయించుకోవాలని సూచించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఉన్న నియోజకవర్గాల్లో ఆ పార్టీ ఎంపీలకు డిపాజిట్లు కూడా రాలేదని పద్మారావు గౌడ్‌కు కూడా డిపాజిట్ రాలేదని దానం నాగేందర్ గుర్తు చేశారు. "మీ రాజకీయ భవిష్యత్ మీ చేతిలోనే ఉంది, భవిష్యత్తులో మీ రాజకీయ మనుగడను కాపాడుకోవాలంటే కాంగ్రెస్ ఒక్కటే శరణ్యం, కాంగ్రెస్ పార్టీలోకి వస్తే తప్పకుండా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మిమ్మల్ని గౌరవిస్తారు." అంటూ దానం చెప్పుకొచ్చారు. ఇప్పటివరకు సెల్ఫ్ రెస్పెక్ట్ లేకుండా బ్రతికారని ఆత్మగౌరవాన్ని కాపాడుకునేందుకు కాంగ్రెస్ పార్టీలోకి రావాలని దానం పిలుపునిచ్చారు. లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ వాళ్లు మోదీ ఫ్యాక్టర్ అని చెప్పారని కానీ రామమందిరం నిర్మించిన చోటే బీజేపీ ఓడిపోయిందని దానం ఎద్దేవా చేశారు. అంతేగాక నరేంద్ర మోదీకి గతంలో 5 లక్షల మెజారిటీ వస్తే ఈసారి లక్ష మెజారిటీ మాత్రమే వచ్చిందని దీని ప్రకారం మోదీ నైతికంగా ఓడిపోయినట్లేనంటూ కామెంట్ చేశారు. దీన్ని బట్టి చూస్తే కాంగ్రెస్ పార్టీకి మంచి భవిష్యత్తు ఉంటుందని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలోకి వస్తే వారికి గౌరవం దక్కేలా తాను బాధ్యత తీసుకుంటానని స్పష్టం చేశారు. అలాగే ఈ ఎన్నికల్లో తన కోసం పని చేసిన ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు, తనకు దాదాపు 4 లక్షల 20 వేల ఓట్లు వేసిన ఓటర్లకు దానం నాగేందర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588